



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం, 04 జనవరి 2026
పేజీలు 18


రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మహిళా రైతు కూలీలతో ముచ్చటించారు. శుక్రవారం కూడేరు మండలం కొర్రకోడు గ్రామం మీదుగా వెళుతూ మహిళా వ్యవసాయ కూలీలను చూడగానే వెంటనే తన కారు ఆపి కిందకి దిగి.. నేరుగా వెళ్లి వారితో మాట్లాడి మంత్రి తన్మయత్వం చెందారు. మహిళా కూలీల సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి తాము అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## మీకు నీళ్లు ఇచ్చేందుకే
# నేను వచ్చా..

మహిళా రైతు కూలీలతో ముచ్చటించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

**కూడేరు మేజర్ న్యూస్:** ఈ సందర్భంగా ఉదయం ఎన్ని గంటలకు పనులకు వస్తారు, ఎంతసేపు పని చేస్తారు, మీకు తల్లికి వందనం వస్తోందా, ఎంతమంది పిల్లలకు వచ్చింది. ఈ ప్రభుత్వం ఏం చేస్తే ఇంకా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. తదితర వివరాలను కూలీలతో మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మా పిల్లలకు తల్లికి వందనం వస్తోందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..

మిగతా 04 ▸▸



## 5న రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో
# "రెవెన్యూ క్లినిక్స్"

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఈనెల 5న జిల్లాలోని అన్ని రెవి న్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్ర మాన్ని నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి, కదిరి, మడకశిర, ధర్మవరం, పెను గొండ డివిజన్ కేంద్రాలలో ఆయా ఆర్డీఓల ఆధ్వర్యంలో రెవె న్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. సం బంధిత తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది సంబంధిత రికార్డులతో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ లో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.



## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉద్రిక్తత

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అనుచరుల ఎంట్రీపై పోలీసుల అడ్డగింపు

మిగతా 3లో




## వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

రెండేళ్లుగా కొత్త పెన్షన్లు ఎందుకు లేవు?

ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

మిగతా 4లో

### ఆకుతోటపల్లి, రూరల్ డెవలప్మెంట్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్లో

# మహిళలకు భద్రత కరువు!!

గుర్తు తెలియని వ్యక్తి అసభ్య ప్రవర్తనపై తీవ్ర ఆందోళన!!

జిల్లా అధికారుల, ఆదేశాలతో విచారణకు రంగం సిద్ధం!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఆకుతోటపల్లిలోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్,లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.ట్రైనింగ్ పొందుతున్న అమ్మాయిలు, యువతులతో అసభ్యంగా తిరుగుతూ, అనుచితంగా వ్యవహరిస్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి కారణంగా మహిళా ట్రైనీలు భయాందోళనలకు గురవుతున్నారు.ఆ వ్యక్తి అదే ట్రైనింగ్ సెంటర్లో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి భర్తగా ఉండవచ్చున్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ సంఘటనలపై గతంలోనే ప్రజా సంఘాల నాయకులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలోట్రైనింగ్ సెంటర్ యాజమాన్యం మహిళల




భద్రతకు పూర్తి బాధ్యత వహించాల్సిందేననికొద్ది రోజుల క్రితం ప్రజాసంఘాల నాయకులు రూడ్-సెట్ కేంద్రాన్ని కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, రూడ్,సెట్ సెంటర్లో పనిచేస్తున్న సంబంధిత అధికారినిఆమె భర్తగా అనుమానిస్తున్న వ్యక్తినిపూర్తి స్థాయిలో విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు.ఇక మరోవైపు,రూడ్,సెట్ సెంటర్లో శిక్షణ పొందుతున్న మహిళలు,

మిగతా 2లో

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి
# ప్రాకారోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్న హోబిలం లక్ష్మీనర సింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సి.ఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవముత్తులకు ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం జరిపి, తదనంతరం

మిగతా 2లో

# సవరమ్మ జాతరకు తరలిరండి.

## ఆహ్వానించిన పారిశ్రామికవేత్త జీకే.



కుందుర్పి(మేజర్ న్యూస్): తమస్వగ్రామంలో జరిగే సవారమ్మ జాతరకు అందరూ తరలి రావాలని ప్రముఖ పారిశ్రామికవేత్త జీకే కృష్ణమూర్తి పలువురిని ఆహ్వానించారు. ఈనెల 6,7 తేదీలలో మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో సవారమ్మ జాతరమహోత్సవం కన్నుల పండుగ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈజాతర కార్యక్రమానికి అనేకమంది ప్రజలు తరలిరావాలని బెస్తరపల్లి గ్రామనివాసి పారిశ్రామికవేత్త కృష్ణమూర్తి శనివారం ఉదయం మండల కేంద్రంలో అనేక మందిప్రజలను ఆహ్వానించారు.

# మహిళలకు భద్రత కరువు!!

(మొదటి పేజీ తరువాయి)

యువతులు“ఇలాంటి ఘటనలతో భయంతోనే సెంటర్‌కు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.భద్రత లేకపోతే శిక్షణ ఎలా కొనసాగించాలి?” అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై అధికారులు తీసుకునే చర్యలేమహిళల భద్రతకు భరోసా కల్పిస్తాయా?లేక నిర్లక్ష్యం కొనసాగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానంగా నిలవనున్నాయి.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# విలేజ్ క్లినిక్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన అధికారులు, నాయకులు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసన్న పల్లి పంచా యతీ గ్రా మంలో విలేజ్ క్లినిక్ ఏర్పాటుకు శనివారం అధికారు లు ప్రజాప్రతిని ధులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రసన్న పల్లి పంచాయతీకి రూ. 40 లక్షలతో విలేజ్ క్లినిక్ మంజూరు అయిందని గ్రామానికి చెందిన దాత లు సహకారంతో స్థలాన్ని పరిశీలించామని విలేజ్ క్లినిక్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పంచగల శ్రీనివాసులు, సర్పంచ్ శశికళ, సర్వేయర్ రామాంజనేయులు తదితర అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

## ఎంఈఓ లక్ష్మీదేవి

### పాఠశాలకు గ్రామస్తులు కంప్యూటర్ వితరణ.



కుందుర్పి(మేజర్ న్యూస్) : నేటి కంప్యూటర్ సమాజంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని మండలవిద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలపరిధిలోని మహంతపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రామప్రజలు కంప్యూటర్ ను వితరణ చేశారు.ప్రారం భోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ నేటి సమాజం లో ప్రతివిద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని ప్రతితల్లిదండ్రి తమపిల్లలను ఆడ,మగ తేడా లేకుండా ఉన్నత చదువులు చదివించాలని,తల్లిదండ్రులుగా మనం పిల్లలకు అందించే ఆస్తి చదువేన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మసాలాజగన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి రామప్ప,ఉపాధ్యాయులు ఈరప్ప,సంబు ప్రకాష్,వాణి శ్రీలత,దీప్తి,పుష్ప కీర్తి విద్యా కమిటీ చైర్మన్ హనుమంత రాయుడు,గ్రామప్రజలు మూర్తి,లింగన్న, మారుతి, కామన్న,జయచంద్ర వీరన్న అనేకమంది గ్రామ ప్రజలు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెరుగైన నైపుణ్యంతో ఉద్యోగ అవకాశాలు

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నేటి పోటీ ప్రపంచంలో మెరుగైన నైపుణ్యం అలవర్చుకుంటేనే ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ, హెచ్ ఓ డి మాసినేని సుధాకర్ తెలిపారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యం పోర్టల్ యొక్క ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిగ్రీ ఆరవ సెమిస్టర్ చదువుతున్న ప్రతి విద్యార్థి నైపుణ్యం పోర్టల్ లో తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చర్యలు చేపట్టారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఉద్యోగ మేళాలో విద్యార్థులు పాల్గొనేలా అవసరమైన తర్ఫీదును అందజేశారు. కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి మాసినేని సుధాకర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. అయితే ఆ నైపుణ్యాలను సరైన విధంగా ప్రదర్శించడంతో పాటు నిరంతరం వాటిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా విద్యార్థులు తమ స్కిల్స్ నమోదు చేసుకుని ప్రభుత్వంతో పాటు




ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని గుర్తు చేశారు. కామర్స్ విభాగాధిపతి వెంకటేశులు మాట్లాడుతూ మేనేజ్మెంట్, వాణిజ్య రంగాలలో విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఉద్యోగ సాధనకు కృషి చేస్తే భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని గుర్తు చేశారు. నైపుణ్యం పోర్టల్లో నమోదు కావడం ద్వారా విద్యార్థులు తమ కెరీర్ను సరైన దిశలో మలుచుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, గౌస్ పాల్గొని నైపుణ్యం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ విధానం, అందులో లభించే శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సీతారాం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడి కేంద్రం అంగన్వాడి కేంద్రంగా మార్పు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పెద్దవడుగూరులోని మినీ అంగన్వాడి కేంద్రాన్ని అప్గ్రేడ్ చేయడంతో కూటమిప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పలువురు తెదేపా శ్రేణులు కొనియాడారు. ఇదివరకు ఇక్కడి కేంద్రం మినీకేంద్రంగా ఉంటుండగా అంగనవాడి కేంద్రంగా చేయాలని ఇక్కడి ప్రజలు ఎన్నికల సమయంలో జే.సీ ప్రభాకరరెడ్డికి మొరపెట్టుకున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం మినీ అంగనవాడి కేంద్రాన్ని అంగన్వాడి కేంద్రంగా మార్పుచేస్తూ శనివారం తాడిపత్రిలోని ఐసీడిఎస్ కార్యాలయంలో సీడీపీవో సాజిదాబేగం మినీ అంగన్వాడి కార్యకర్త సంజీవమ్మతోపాటు తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి ప్రాంతాలకులో పలు కేంద్రాలకు చెందిన కార్యకర్తలకు పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ మిగిలిన మినీ కేంద్రాలకు త్వరలోనే అర్హత కలిగిన వారందరికీ నియామక పత్రాలు అందజేస్తామన్నారు. పెద్దవడుగూరు లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని బాల చెన్నారెడ్డి కాలనీ,ఇందిరమ్మ కాలనీ,ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

## ప్రభుత్వ మద్దతు ధర

# రూ.8వేలతో కంది కొనుగోలు

## ఏడీఏ ఎస్ సత్యనారాయణ



విడపనకల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర రూ.8వేలతో కంది దిగుబడులు కొనుగోలు చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ ఎస్. సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని పోలికి గ్రామం రైతు ఉత్పత్తిదారుల సంఘ ఆధ్వర్యంలో కంది పంటలో ఇండ్ గ్యాప్ పోలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్. నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ లో కంది పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని, ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్షన్ సర్టిఫికేషన్ అథారిటీ ఎక్స్టర్నల్ ఎవల్యూటర్ నగేష్ మాట్లాడుతూ ఎఫ్ పి ఓ ద్వారా కంది పంట విత్తన శాంపిల్స్ సేకరించి బెంగళూరు కు పరీక్ష నిమిత్తం 267 రకాలు పరీక్షలు చేసి స్కోప్ సర్టిఫికెట్ ద్వారా ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో కంది రూ.8వేలతో కొనుగోలు చేస్తారని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దయ్య, వీ హెచ్ ఏ రోజా, ఎఫ్ఈఓ సిబ్బంది నాగరాజు, రైతులు హనుమంత రెడ్డి, కుమారు చౌదరి, సంపత్ రాయల్, కళ్ళం రమేష్, తమ్మిరెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం లింగదహాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్లభాష ఉపాధ్యాయులుగా పనిచేసి గొల్ల శ్రీనివాసులను శనివారం ఘనంగా సన్మానించారు. డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ పొందిన గొల్ల శ్రీనివాసులు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం -భక్తి పరవశంతో నాట్యం ఆడిన అయ్యప్పలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరులో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద శనివారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి విశిష్ట అభిషేకాలు హారతులు మరియు పుష్పాలంకరణ నిర్వహించారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంకాలం స్వామిని పువ్వులతో అలంకరించిన వాహనంపై ఉంచి పురవీధుల గుండా మేళతాళాల మధ్య వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్పలు ఊరేగింపులో స్వామివారి రథం ముందు ఉత్సాహంగా నాట్యం చేశారు. బాలికలు దీప హారతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్పలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన వివాహిత షాబాను (41) కడప నొప్పి తాళిలేక శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోయిందని హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్ తెలిపారు. మృతిరాలి అన్న ఖలందర్ ఇచ్చిన పిర్యాదుమేరకు వివరాలు పామిడికిచెందిన మృతురాలకి 20ఏళ్ళ క్రితం గుత్తికి చెందిన జాకిర్ హుస్సేన్ తో వివాహమైంది వీరికి కూతురు రెహ్నా సంతానం గలదు భర్త కళ్యాణదుర్గం సబ్ స్టేషన్ లో ఉద్యోగం చేస్తూ గంగవరంలో నివాసముండేవారు. కడుపునొప్పి తాళలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఫ్యాన్ కు వెళుౄడివుండగా అత్త షేకన్ బి చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటన పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

# కర్ణాటకకు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామం సువర్ణముఖి వంక నుంచి శనివారం అక్రమంగా ఇసుకను కర్ణాటకకు తరలిస్తున్న ట్రాక్టర్ ను ఏఎస్ఐ బషీర్ పట్టుకున్నారని దీంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శోభారాణి తెలిపారు. సువర్ణముఖి వంకలో ఇష్టానుసారంగా ట్రాక్టర్లో ఇసుకను లోడ్ చేస్తూ కర్ణాటక రాష్ట్రం కార్వేపల్లి కి రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సీజ్ చేసి ఉంచారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను కర్ణాటకకు తరలిస్తే ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని ఎస్సై శోభారాణి హెచ్చరించారు. కావున సువర్ణముఖి వంకలో జెసిబి లతో గాని ట్రాక్టర్లతో గాని ఇసుకను తోడుకొని కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తే అట్టివారిపై గ్రామస్తులు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శోభారాణి కోరారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తి ఆచరణీయం
## మహిళా అభ్యున్నతికి ఎనలేని కృషి

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఆదినారాయణ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి ఆచరణీయమని, ఆమె ఆశయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఆదినారాయణ తెలిపారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డి ఆదినారాయణ మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహిళలు, మహిళా అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించిన సావిత్రిబాయి పూలే కీ. శ 1831 సంవత్సరంలో మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ లో జన్మించి 1848 సంవత్సరంలో పూణేలో ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు కొనియాడారు.



రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సిరాజ్ అలీ ఖాన్ మాట్లాడుతూ 1890, 1896వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జనజీవన స్రవంతి కరువుతో అతలాకుతలంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మహిళా సేవ మండల వ్యవస్థ ద్వారా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి బాధిత కుటుంబాలను ఆదుకున్నారని కీర్తించారు. అర్థశాస్త్ర అధ్యాపకులు అయ్యన్న మాట్లాడుతూ నేటి మహిళలకు సావిత్రిబాయి పూలే ఎంతో ఆదర్శమని, తొలి ఉపాధ్యాయురాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆమె సేవలు నీరాజనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర శాసనధ్యాపకులు రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హిరేహాళ్‌లో రాజముద్ర పట్టాలు పంపిణీ చేసిన తెదేపా నాయకులు



**డి. హిరేహాళ్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రాజు ముద్ర పట్టా దారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం లోడి. హిరేహాళ్ మండలంనందు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు కాలువ శ్రీనివా సులు నాయకత్వంలో డి. హిరహల్ నందు 1500 ల రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలుపంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గతంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ రాజముద్రతో బుక్కులను తయారుచేసి ఈరోజు రైతులు సమక్షంలో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ నాగలి రాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుపాటిల్ మోహన్ రెడ్డి సర్పంచ్ లక్ష్మి, మాజీ సర్పంచ్ తిప్పే స్వామి మాజీ జెడ్పిటిసి శ్రీరాములు తాసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో యోగానంద, ఆర్.ఐ. వంశీకృష్ణ వీఆర్వోలు వినయ్ కుమార్ రెడ్డి, వరదరాజులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉద్రిక్తత







## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అనుచరుల ఎంట్రీపై పోలీసుల అడ్డగింపు

**"నువ్వెవరు నన్ను అడ్డుకోవడానికి?" అంటూ అనుచరుడి ఆగ్రహం**

**మైసూరా రెడ్డిని బయటికి పంపిన పోలీసులు**

**అనంతపురం న్యూ టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి అనుచరులు అనుమతి లేకుండా సమావేశ హాలులోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో అనుచరులు పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. "నువ్వెవరు నన్ను అడ్డుకోవడానికి? ఏం పీకుతావో పీక్కో. నేను వచ్చేది వచ్చాను" అంటూ ఎమ్మెల్సీ అనుచరుడు మైసూర్ రెడ్డి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీనికి ప్రతిగా "ఇక్కడికి నీకేం పని? లోపలికి అనుమతి లేదుడ వెంటనే బయటికి వెళ్లాలి" అంటూ పోలీసులు హెచ్చరించారు.అయినా వెనక్కి తగ్గని మైసూర్ రెడ్డి సమావేశ హాలులోకి చొరబడేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. భద్రతా కారణాలను చూపుతూ పోలీసులు అతడిని బలవంతంగా అడ్డగించి బయటికి పంపించారు. ఈలోగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఎంట్రీ సమయంలో అనుచరుడిని వెనక్కి పంపాల్సిందిగా సూచించాల్సిన బదులు, లోపలికి తీసుకువెళ్లాడు . దీంతో పోలీసులు మరోసారి అడ్డుకుని స్పష్టంగా "అనుచరులకు అనుమతి లేదు" అంటూ వెనక్కి పంపించారు. జిల్లా పరిషత్ సమావేశం ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేయడంతో పెద్ద ఘటన తప్పింది. అయితే ప్రజాస్వామ్య వేదిక అయిన జిల్లా పరిషత్‌లో ఈ తరహా హడావుడి, అనుచరుల హంగామాపై పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీ పంలో వెలసిన శ్రీ లక్ష్మీనర సింహస్వామికి కార్తీక మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆధ్వర్యంలోగంగాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించి మహా మంగళారతులు నిర్వహించారు అనంతరం ముత్తాతలకుమహా మంగళారతులు నిర్వహించారు అనంతరం భక్తదులకు తీర్థ ప్రసాద తీర్థ ప్రసాదలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున దర్శించుకున్నారు

## కందుల కొనుగోలు కోసం రిజిస్టర్ చేసుకోవాలి

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కందులు సాగు చేసున్న టు వంటి రైతులు నుండి ఏపీ మార్కుఫెడ్ ధ్వార "కందులు కొనుగోలు కేంద్రాలు" ఏర్పాటు చేస్తున్నారని బొమ్మనహాలు వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటల్ ధర రూ.8000లతో ఎకరాకు 4 క్వింటల్ చొప్పున కొనుగోలు చేయనున్నారు. కావున కంది సాగు చేసి ఈ పంట ఉన్నటు వంటి రైతులు తమ తమ రైతు సేవా కేంద్రాలలో ఆర్ఎస్కే సిబ్బందిని సంప్రదించి సీఎం అప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కంది సాగు చేసి ఈ పంట నమోదు లో ఉన్న రైతులు అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహాపడిపూజ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మహా పడిపూజ మహో త్సవం రాపా ప్రకాష్ అభిలాష్ ఆలయ కమిటీ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయం అంత వివిధ అలంకారంతో అలంకరించి పుష్పాలంకరణ ప్రత్యేకంగా భక్తులను ఆకర్షించింది 18 మెట్లనో ప్రత్యేకంగా అలంకరించి శ్రీ అయ్యప్ప స్వామి వారికి నెయ్యి అభిషేకం పంచామృత అభిషేకం మంత్రపుష్పం మహా మంగళ హారతి నిర్వహించారు. 18 మెట్ల ను అలంకరించి ఒక్కో మెట్టని పడి పాటతో వెలిగించి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ గురు స్వాములు తిమ్మప్ప చిక్కన్న నాగప్పా ప్రకాష్ నీ ఆలయ కమిటీ వారు సన్మానించారు. అలాగే కమిటీ అధ్యక్షులు నాగభూషణం సుబ్రహ్మణ్యం శేఖర్ రెడ్డి సుధాకర్ శివయ్య నీ సన్మానించారు. అనంతరం తీర్థ ప్రసాదం శక్తిని రాపా అభిషేక్ శక్తి తీర్థ ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో హోటల్ శివ సాయి శరణ్, ఏకాంబర ప్రసాద్, శాంత వీర, వందలాది మంది అయ్యప్ప భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## బాలయ్య ప్రీమియర్ లీగ్‌కు నమోదుకు నేడే చివరి తేదీ ...




**లేపాక్షి మేజర్ న్యూస్:** హ3 మండల పరిధిలో గల సి వెంకటా పురం గ్రామంలో బాలయ్య ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నట్టు టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన ద్వారా ఈనెల ఎనిమిదో తేదీ నుండి ప్రీమియర్ లీగ్ ప్రారంభమవుతుందని ఎంట్రీ రుసుము 1500 రూపాయలు ఉంటుందన్నారు విన్నర్ కు 20,000 రన్నర్ కు పదివేల రూపాయలు నగదు అందిస్తామన్నారు , లేపాక్షి మండలం కు సంబంధించిన వారికి మాత్రమే ఎంట్రీ ఉంటుందన్నారు ఎంట్రీ కొరకు 7013066118, 7204925935, 7337213222, 8106628553 నంబర్లకు సంప్రదిం చవచ్చని పేర్కొన్నా రు. 14 అంశాలతో కూడిన నియమ నిబంధనలు ఉంటాయని తెలిపారు.

## బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నిక ఉద్రిక్తత

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నికల రాజకీయ సమీకరణ బొమ్మనహాళ్లో వేడెక్కాయి. వైసిపి విప్ పత్రాన్ని ఎంపీడీవోకు అందజేయడానికి వెళ్లిన రాయదుర్గం నియోజకవర్గం ఇన్చార్జి మెట్టు గోవిందరెడ్డిని తెలుగుదేశం నాయకులు అడ్డుకున్నారు. దీంతో బొమ్మనహళ్లి. ఉద్రిక్తత నెలకొంది. ఈ దృశ్యాలను చిత్రీకరించడానికి వెళ్లిన పాత్రికేయులను అనుమతి అనుమతి ఇవ్వలేదు. ఈనెల 5వ తేదీ ఎంపీపీని ఎన్నికోవాల్సి ఉంది. మండలంలో 12మంది వైసీపీ ఎంపీటీసీలు ఉన్నారు. ఎంపీపీ ఎన్నిక సజావుగా సాగుతుందో లేదో వేచి చూడవలసి ఉంది.

## 5 నుంచి వికసిత్ భారత్ కార్యక్రమంపై గ్రామ సభలు, స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం..



**లేపాక్షి మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీ నుండి వికసిత్ భారత్ కార్యక్రమం పై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి సిబ్బందికి తెలిపారు ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ లు, జడ్పిటిసి, గ్రామ సర్పంచులు , ఉపాధి వేతనం పొందు శ్రామికులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొనే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు , గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఈ గ్రామ సభకు పాల్గొని విజయవంతం చేసే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. అదేవిధంగా గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద అదే రోజున స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచి ఈ కార్యక్రమం నిర్వహించుకుందామని ఎంపీడీవో పేర్కొన్నారు.

## ఘర్షణల జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలి : సీఐ శివ గంగాధర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఘర్షణలు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో శనివారం తెల్లవారుజామున రూరల్ పోలీసులు నాకాబంధీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని అనుమానితులు రౌడీ షీటర్ల ఇళ్లను పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏమైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని ఘర్షణ పడకూడదన్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు.

## బుగ్గ రామలింగేశ్వరుడికి విశేష పూజలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరుడికి ఆరుద్ర, శివ ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామునే స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

## స్వంత నిధులతో మోటార్లు, స్టార్టర్లు, పంపులు అందించిన ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీలో నందు గత కొన్ని రోజులుగా మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమీ సోమశేఖర్ ప్రతి రోజు వార్డులను సందర్శిస్తున్నారు. ఏ వార్డులోకి వెళ్ళిన మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు, కాలనీ వసూలు అడుగుతుందటంతో చైర్మన్ ఎమ్మెల్యే అమిలినేనిసురేంద్రబాబు దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, మంచినీటి సమస్య పరిష్కారం కావాలంటే కావలసిన 7.5 కేపాసిటీ కలిగిన 5 మోటార్లు, 5 స్టార్టర్ బాక్సులు,10 అడుగుల పంపులు 5, సొంత నిధులతో మున్సిపల్ కార్యాలయానికి పంపించడం జరిగింది. ఎక్కడ కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదని వెంటనే వాటిని వేయించి సమస్య పరిష్కరించాలని తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,అడిగిన వెంటనే మంచినీటి సమస్య పరిష్కారానికి స్వంత నిధులతో మోటార్లు, స్టార్టర్లు, పంపులు అందించినందుకు మున్సిపల్ చైర్మన్ , ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు...!



ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి, మేజర్ న్యూస్: కష్టపడిన ప్రతి కార్యకర్తగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన నివాసంలో శనివారం తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలను అభినందించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసిన కార్యకర్తలను మెమెంటోను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## మీకు నీళ్లు ఇచ్చేందుకే నేను వచ్చా..

▸▸ మొదటి పేజీ తరువాయి



మీకు నీళ్లు ఇచ్చేందుకే నేను వచ్చానన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్-2లో భాగంగా రూపొందించి ఆగిపోయిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, CLDI) పనులను గత ప్రభుత్వం వచ్చాక నిలిపివేయడం జరిగిందని, లేకపోతే ఈ పాటికే మీ అందరికీ సాగునీరు వచ్చేదన్నారు. రైతులు, రైతు కూలీలందరూ బాగుండాలని ఆకాక్షించారు. ఇప్పుడు మాత్రం నీరు ఇచ్చేందుకే వచ్చామని, ప్రతి ఎకరాకు సాగు నీరు ఇవ్వాలనేదే తమ లక్ష్యం అన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో అందించాలని, వాటిని తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఆరు నెలలకు అటు ఇటుగా నీరు ఇస్తామని తెలియజేశారు. అనంతరం జయపురం గ్రామం వద్ద టమోటా రైతులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం ధర ఎంత ఉంది, దిగుబడి, ఆదాయం బాగా వచ్చిందా అంటూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, మహిళా కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## 5 న కూడేరు మండలంలో ప్రత్యేక గ్రామసభలు : ఎంపీడీవో కుల్లాయి స్వామి.



కూడేరు మేజర్ న్యూస్: జనవరి 5 న కూడేరు మండలంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండలాభివృద్ధి అధికారి కుల్లాయి స్వామి తెలిపారు. ఈ గ్రామ సభలోప్రతి గ్రామ పంచాయతీలో జనవరి 5, 2026 న జరిగే ప్రత్యేక గ్రామసభలలో (విబి-జి రామ్ జి) కొత్త చట్టం లోని ముఖ్య అంశాలని వివరించి, విసృత అవగాహన కల్పిస్తారని తెలిపారు.ఈ గ్రామ సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధి శ్రామికులు, మేట్లు, మహిళలు, ఎస్సీ/ఎస్టీ/ బలహీన వర్గాల కుటుంబాలందరూ విరివిగా పాల్గొంటారని తెలిపారు.

## ఆకలి తీర్చే అన్నదాత కష్టాలు

### తీర్చడానికి అనేక పథకాలు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్: అందరి ఆకలి తీర్చే అన్నదాత కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుంతకల్లు మండలంలోని అమీన్ పల్లి గ్రామంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి మీ భూమి మీ హక్కు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు రైతన్నలకు ఒక హామీ ఇవ్వడం జరిగిందని దాని ప్రకారం రైతు పాసుపుస్తకాల పైన ఎవరి ఫోటో లేకుండా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఇస్తానని ఆరోజు మాటి ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పాసుపుస్తకాలను అమీన్ పల్లి గ్రామ రైతులకు పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేశారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఫోటోతో కూడిన పాసుపుస్తకాలు ఉండేవి అని అది సరైన పద్ధతి కాదని మీకు ఎవరింట్లో అయినా పెట్టుకునేందుకు వీలుగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస పుస్తకాలను అందిస్తానని నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారని ఈ సందర్భంగా రైతన్నలకు గుమ్మనూరు జయరాం గుర్తు చేశారు. అమిన్ పల్లి గ్రామ రైతులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సంబంధిత అధికారులు రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రమాదేవి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, గుంతకల్లు మండల, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## రాయదుర్గంలో ప్రజాస్వామ్యం ఖూని

### మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డిపై దాడి

**ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు.....**

**ఎమ్మెల్యే ఆదేశాలతోనే మాపై దాడిఇలాంటి వారికి భయపడే ప్రసక్తే లేదునేడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం....**

**మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవింద రెడ్డి**



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:రాయదుర్గం నియోజకవర్గం లో ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని బొమ్మనహాళ్లో మాపై జరిగిన దాడి వెనుక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసుల హస్తముందని సౌమ్యుడు అని చెప్పుకునే కాల్వ శ్రీనివాసులు నిజ స్వరూపం బయటపడిందని వైసిపి రాయదుర్గం ఇన్చార్జి మెట్టు గోవింద్ రెడ్డి ఆరోపించారు శనివారం సాయంకాలం రాయదుర్గం పట్టణంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన శనివారం మధ్యాహ్నం బొమ్మనహాళ్ ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన దాడిని ఆయన మీడియాకు వివరించారు ఈనెల ఐదున బొమ్మన ఎంపీపీ ఎన్నికలు జరుగుతున్నందున అనెక్సర్ వన్ టూ పేపర్లు ఇచ్చేందుకు ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లానని ఎంపీడీవోకు అందించి వెనక తిరిగి వస్తూ ఉంటే తెలుగుదేశం నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు కొత్తపల్లి మల్లికార్జున నారాయణస్వామి రవి నాతోపాటు మా వైసీపీ కార్యకర్తలపై దాడి చేశారని ఈ విషయాన్ని తేలిగ్గా వదలబోమని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తామన్నారు బొమ్మన హాల్ తెలుగుదేశం జాగీర్ కాదన్నారు నేను తలుచుకుంటే బొమ్మనహాల దాటి రాగలవా అంటూ హెచ్చరించారు బొమ్మనహాళ్ మండలంలో మాకు బలం ఉంది కానీ నీలా అమానుషంగా ప్రవర్తించలేము మాకు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉందని ప్రజాస్వామ్యం ద్వారానే ఎదుర్కొంటామని ఖ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం కూని చేసినట్లేనని ఆయన మండిపడ్డారు.... ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఎంపీపీ సీట్లు భర్తీ చేసేందుకు ఈనెల ఐదున ఎన్నికలు జరుగుతున్నాయని ఎందుకోసమే బొమ్మనహాల మండలంలో రాజకీయ వేడి రాసుకుంది ప్రస్తుతం వైసీపీ బొమ్మనహాళ్ మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉండగా తెలుగుదేశం కు 5 మంది ఉన్నారు ఎంపీపీ సీట్ను ఎలాగైనా కైవాసం చేసుకోవాలని తెలుగుదేశం నాయకులు విశ్వబ్రా ప్రయత్నాలు చేస్తున్నారు దీన్ని అడ్డుకోవడానికి మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బొమ్మనహాళ్ మండలం ఎంపీటీసీలను రహస్య ప్రదేశాలకు తరలించారు

## వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం






### రెండేళ్లుగా కొత్త పెన్షన్లు ఎందుకు లేవు?

**ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు**

**అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది.**

అనంతపురం న్యూ టౌన్, మేజర్ న్యూస్: రెండు సంవత్సరాలు గడుస్తున్నా కొత్త పెన్షన్లు మంజూరు కావడంలేదని, 108ఆరోగ్యశ్రీ వ్యవస్థ నిర్వీర్యంగా మారిందని, పల్లెల్లో మౌలిక సదుపాయాలు పూర్తిగా క్షీణించాయని సభ్యులు తీవ్రస్థాయిలో అధికారులను నిలదీశారు. ప్రజల కడుపు సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. రెండేళ్లుగా కొత్త పెన్షన్లు ఎందుకు లేవు?అర్హులైన వృద్ధులు, వికలాంగులు, విధవలు రెండేళ్లుగా పెన్షన్ల కోసం తిరుగుతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు."అర్హత ఉన్నా ఫైళ్లే కదలడం లేదు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి" అంటూ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తమైంది. నిర్వీర్యమైన 108 ఆరోగ్యశ్రీఅత్యవసర పరిస్థితుల్లో 108 వాహనాలు సమయానికి రావడం లేదని, ఆరోగ్యశ్రీ సేవలు కాగితాలకే పరిమితమయ్యాయని సభ్యులు ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలవుతున్నారని మండిపడ్డారు. సత్యసాయి నీళ్లుడ పంచాయతీలకు ఎందుకు లేవు?సత్యసాయి ప్రాజెక్టు ద్వారా పట్టణాలకు నీరు అందుతున్నా, పల్లెల్లో తాగునీటి సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదని ప్రశ్నించారు.పంచాయతీలకు నిరంతర నీటి సరఫరా చేయడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శలు గుప్పించారు. పంచాయతీ కార్మికుల వేతనాలపై నిర్లక్ష్యంపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు."గ్రామాలను శుభ్రంగా ఉంచే కార్మికుల కడుపు కొట్టడం ఏ మేరకు న్యాయం?" అంటూ ప్రశ్నించారు. అంగన్వాడీల్లో గుడ్ల పంపిణీ గల్లంతుఅంగన్వాడీ కేంద్రాల్లో గుడ్ల పంపిణీ సక్రమంగా జరగడం లేదని, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చిన్నపిల్లలు పోషకాహారం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తమైంది.చిన్నపిల్లల కడుపు కొట్టే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్ఆర్జిఎస్ ఆర్టికల్చర్ నిధులు ఎక్కడ?ఎన్ఆర్జిఎస్ కింద వ్యవసాయానికి సంబంధించిన నిధులు ఇప్పటివరకు మంజూరు కాలేదని సభ్యులు ప్రశ్నించారు.పనులు లేక కూలీలు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తమైంది.అధికారులకు స్పష్టమైన హెచ్చరికప్రజా సమస్యలపై నిర్లక్ష్యం కొనసాగితే ఊరుకోబోమని సభ్యులు హెచ్చరించారు.ప్రతి అంశంపై కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలని, లేదంటే తదుపరి సమావేశంలో మరింత ఘాటుగా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.



## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న గండికోట ఇర్షాద్



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** గతంలో తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మండలంలోని కొండకమర్ల లో ఉన్న173 వ బూత్ కన్వీనర్ గండికోట ఇర్షాద్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఉత్తమ కార్యకర్తగా ఎంపికగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల చేతుల మీదుగా రెండోసారి ప్రశంసా పత్రం ఇర్షాద్ అందుకోవడం జరిగింది.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య పాల్గొని ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బాలికలు సావిత్రిబాయి పూలే, ఇందిరాగాంధీ, ద్రౌపది ముర్ము, కల్పనా చావ్లా, సునీత విలియమ్స్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. ఎస్ఓ అమిదాబి మాట్లాడుతూ లక్ష్య నిర్దేశంతో చదువుకొని సమాజానికి సేవ చేసే దృక్పథం కలిగి ఉండాలని విద్యార్థినులకు సూచించారు. గత సంవత్సరం ఈ పాఠశాల విద్యార్థిని 575 మార్కులు సాధించిన ఘనతను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ కృష్ణప్ప, ఎస్ఓ అమిదాబీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# నిర్బంధం వద్దు వద్దు..

**46 మంది ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులపై ఉపాధ్యాయ లోకం గరం గరం..**
**పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో మినహాయింపులు ఇవ్వాలని డిమాండ్..**
**వివిధ రకాల యాప్ ల ఒత్తిడి పై ఆగ్రహం..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలన్న సంకల్పానికి వెయ్యి శాతం ఉపాధ్యాయులు సహకరిస్తారు. అయితే.. కొన్ని సవరణలు చేసి ఆ ప్రణాళికను అమలు చేయాలని.. కార్యక్రమంలో నిర్బంధం వద్దు వద్దు అంటూ ఉపాధ్యాయ వర్గాలు పట్టుబడుతున్నాయి. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు రాజీ పడకుండా వందరోజుల ప్రణాళికను అమలు చేసే క్రమంలో 42 మంది ప్రధానోపాధ్యాయులపై షోకాజ్ నోటీసులను జారీ చేసింది. దీంతో ఉపాధ్యాయ లోకం గరం గరం అవుతూ.. తక్షణమే ఆ షోకాజ్ నోటీసులను వెనక్కు తీసుకోవాలని, పాఠశాలల పని వేల అనంతరం నిర్బంధం చేయడం ఏమిటని డిమాండ్ చేస్తున్నారు. వివిధ రకాల యాప్ ల ఒత్తిడి పట్ల ఉపాధ్యాయ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### హెచ్ఎం లకు నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం.. ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి..

పాఠశాలల పని వేళల తర్వాత తరగతులు నిర్వహణ అనేది ఇచ్ఛికంగా ఉండాలి తప్ప.. నిర్బంధంగా ఉండకూడదు. పాఠశాలల పని వేళల తర్వాత పనిచేయలేదని షోకాజ్ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదు. తక్షణమే డీఈవో ఈ నోటీసులను ఉపసంహరించుకోవాలని కరణం హరికృష్ణ డిమాండ్ చేశారు.

### హెచ్ఎం లకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి.. గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్..



ఉదయం పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి వివిధ రకాల యాప్ ల తో ఇబ్బంది పడుతున్న తరుణంలో పదో తరగతి విద్యార్థుల కొరకు వందరోజుల ప్రణాళికలు భాగంగా సాయంత్రం పరీక్ష పెట్టి ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయలేదన్న నేపంతో 46 మంది హెచ్ఎం లకు షోకాజ్‌నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే ఆ నోటీసులను ఉపసంహరించుకోవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య, ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు.

### హెచ్ఎం లను మానసికంగా వేధించడం సరైనది కాదు.. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య..



పదవ తరగతి వందరోజుల ప్రణాళిక సజావుగా జరుగుతున్న తరుణంలో సాంకేతిక లోపాలకు హెచ్ఎం లను బాధ్యులను చేస్తూ 46 మందికి షోకాజు నోటీసులను ఇవ్వడం అంటే వారిని మానసికంగా వేధించడమే. ఈ నోటీసులను వెంటనే వెనక్కు తీసుకొని ఉపాధ్యాయులు బోధనపై దృష్టి కేంద్రీకరించి విద్యార్థుల ఉత్తీర్ణతకు అధికారులు సహకరించాలని కోరారు.

### హెచ్ఎం లకు నోటీసులు ఇవ్వడం తగదు.. అపాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి



పదవ తరగతి వందరోజుల ప్రణాళిక అమలులో సాంకేతిక లోపాలకు హెచ్ఎం లను బాధ్యులను చేస్తూ నోటీసులు ఇవ్వడం తగదు. జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే ఈ నోటీసులను ఉపసంహరించుకోవాలని అపాస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణి, ఎర్రిస్వామిలు డిమాండ్ చేశారు.

### హెచ్ఎం లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం.. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి..



పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు పరీక్ష పెట్టి మార్పులను ఆన్లైన్లో నమోదు చేయలేదని అనంతపురం జిల్లాలో 46 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి లో ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

### హెచ్ఎం లకు నోటీసులు ఇవ్వడం అన్యాయం.. స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు..



పాఠశాలల అధికారిక పని వేళల అనంతరం తరగతులు నిర్వహించడం అనేది ఉపాధ్యాయుల స్వచ్ఛందపై ఆధారపడి ఉండాలి తప్ప నిర్బంధంగా ఉండకూడదు. ఈ కారణంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్యాయం. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ విషయాన్ని పున‘ పరిశీలన చేయాలి.



## సమన్వయంతో పనిచేస్తే సమస్య పరిష్కారం..

**పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - బాల్య వివాహాలను అరికట్టేందుకు టీం వర్క్ తో పనిచేస్తే సమస్య పరిష్కారం అవుతుందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయంలో తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, విద్యాధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలతోపాటు మహిళా పోలీసులకు బాలవివాహాల నిరోధక అధికారులకు బాల్య వివాహ నిరోధక చట్టం గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పుట్టపర్తి డివిజన్లో జరిగే కార్యక్రమాల గురించి నల్లమాడ తహసిల్దార్ ను నోడల్ అధికారిగా నియమించారు. బాల్య వివాహాల గురించి డిఫరెంట్ గా ప్లాన్ చేయాలని, పిల్లలకు సక్సెస్ స్టోరీలు చెప్పాలని, బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత పంచాయతీలో పనిచేస్తున్న ప్రతి అధికారికి ఉంటుందన్నారు. ప్రతి పంచాయతీలో సర్పంచ్ బాధ్యత వహించి పిల్లల సమస్యల పరిష్కారం గురించి పని చేయాలన్నారు. బాల్య వివాహం జరిగే ముందు తీసుకునే చర్యల కంటే ముందస్తు చర్యలు తీసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల, బాలల సంరక్షణ సమితి చైర్పర్సన్ రామలక్ష్మీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కొండప్ప, ప్రొటెక్షన్ అధికారి నాగలక్ష్మి, శిశు గృహం మేనేజర్ సునీత, సఖి సెంటర్ ఇన్చార్జి బిందు, ఉమా తదితరులుప పాల్గొన్నారు.

## రైతు అంగడిని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**రైతు సంఘాలు కార్పొరేట్ స్థాయిలో ఆలోచించడం అభినందనీయం**
**ప్రభుత్వంతో కలిసి చేయాలని ఎమ్మెల్యే సూచన**






**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎమ్మెస్ లాడ్జి ఎదురుగా శనివారం రాయలసీమ ప్రాంతీయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతుఅంగడిని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిరుధాన్యాలకు సంబంధించిన బియ్యాలు, ఇడ్లీ, ఉప్మారవ్వలు, వేరుశనగ విత్తనాలు, నూనెలు, చిరుధాన్యాలతో చేసిన వంటలు, దేశీయ రకాల వరి బియ్యాలను పరిశీలించి వాటి మార్కెట్ లో అమ్మకాలు రైతు సంఘాలప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కదిరి ఏరియాలో చిరుధాన్యాలతో పంటలకు మార్కెట్ తోపాటు కుటుంబ స్థాయిలో వినియోగం పెరగాలని ఇందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు నిచ్చారు. రైతు సంఘాలు కార్పొరేట్ స్థాయిలో ఆలోచించడం అభినందనీయమన్నారు. రైతు సంఘాలు వినియోగదారులను కొనుగోళ్ళు పెరిగేలా చూసిన రోజుల్లో మార్కెట్లో పోటీ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. రాయలసీమ ప్రాంతీయ వనరుల కేంద్రంలో ఉన్న30 రైతు సంఘాలు, సంబంధిత సహాయక సంస్థలు, ప్రభుత్వ శాఖలతో రాబోవు రోజుల్లో ఒక సమావేశం నిర్వహించాలని ఆ సమావేశానికి తాను కూడా హాజరు అవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు అంగడి అవశ్యకత రైతు సంఘాల బలోపేతానికి మార్కెట్ అవసరం, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వివరాలు రైతు సంఘాల సభ్యులతో పాటు వాసన్ ప్రతినిధి ఉత్తప్ప వివరించారు. ఈ రైతు అంగడి కార్యక్రమానికి హెచ్డిఎఫ్సి సిఎస్ఆర్ లో ఎఫ్ఆర్డి పి కార్యక్రమంలో భాగం గా రైతు సంఘాలు వ్యాపార కార్యక్రమాలునిర్వహించడానికి ఆర్థిక సహకారం అందించారు. డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య మాట్లాడు తూ సాధ్యమైనంత త్వరలో రైతు సంఘాలు అవసరాలమేరకు ప్రణాళికలు తయారు చేసుకొని రాయలసీమ ప్రాంతీయ వనరుల కేంద్రం ద్వారా ఉమ్మ డిగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి సానవుల్లా, ఉద్యాన శాఖ డివిజన్ అధికారి లావణ్య,రెడ్స్ సంస్థ భానుజ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి అక్షర రూపం సావిత్రిబాయి పూలే

**- హరీష్ బాబు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: సావిత్రిబాయి జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., సావిత్రిబాయి పూలే గారు కేవలం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు భారత సమాజాన్ని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన విద్యా విప్లవకారిణి. మహిళలకు, దళితులకు విద్య నిషేధంగా ఉన్న కాలంలో 1848లో పుణేలో బాలికల కోసం తొలి పాఠశాల ప్రారంభించి సమాజాన్ని మార్చిన మహనీయురాలు ఆమె అని పేర్కొన్నారు. ప్రతి రోజూ పాఠశాలకి వెళ్లే దారిలో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నా వెనక్కి తగ్గకుండా విద్య అనే ఆయుధంతో సామాజిక అణచివేతపై పోరాడిన గొప్ప ధైర్యం ఆమెదని తెలిపారు. ఒక్క బాలిక చదువుకుంటే ఒక తరం మారుతుందన్న భావనతో మహిళల విద్యకు పునాది వేసిన తొలి వ్యక్తి సావిత్రిబాయి పూలేనన్నారు. విధవల పునర్వివాహానికి మద్దతుగా నిలబడి, బాల్యవివాహాలపై పోరాటం చేసి మహిళల హక్కుల కోసం జీవితాంతం పనిచేశారు అని హరీష్ బాబు అన్నారు. దళితుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం, అంటరానితనం నిర్మూలన కోసం ఉద్యమించడం, దళితులకు బావులు, నీరు వాడుకునే హక్కు కోసం పోరాటం చేయడం ద్వారా సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. సావిత్రిబాయి పూలే మనందరికీ ఒక ఆదర్శం. విద్యే అసలైన విముక్తి అని ఆచరణలో చూపిన ఆమె బాటలో నడవడం మన బాధ్యత అని హరీష్ బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోతుకుంట అంగజాల రాజు పాల్గొన్నారు.

# విద్య కోసం ఎంతో కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే..



.రామగిరి మేజర్ న్యూస్: బాలికల విద్య కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని రామగిరి మండల ఎంపీడీవో గంగావతి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పేరూరు గురుకుల పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో ఎంపీడీవో గంగావతి, ఎంఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. సావిత్రిబాయి పూలే యొక్క గొప్పతనాన్ని పేరూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ శెట్టి విద్యార్థులకు వివరించారు. తర్వాత పాఠశాలలో మధ్యాహ్న భోజ నాన్ని పరిశీలించారు. కూరగా యలను, సరుకులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారు మాట్లాడుతూ గురుకులం లో మెనూ తప్పక పాటించాలని సూచించారు. ఉపాధ్యా యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పదవ తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వెన్నముద్దల వేణుగోపాల స్వామికి పంచామృతాభిషేకం..



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:శ్రీ వెన్న ముద్దల వేణుగోపా లస్వామి బ్రాహ్మణ వీధి ధర్మవరం ధనుర్మాసం ప్రాత: కాల శుభ సమయమున శివ ముక్కోటి పర్వదిన కాలేనా శివ,కేశవ స్వామి వారికి పంచామృదభిషేకము అన్న రుద్రాభిషేకము స్థిరవాసర శనివార, ప్రయుక్తాయం శ్రీకృష్ణ స్వామివారికి, శివ కేశవ స్వామి వారికి విశేష పూల అలంకరణ గావించడం జరిగింది.ఇందులకు ఆలయ కమిటీ సభ్యులు పంచరత్నం సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో శేష సాయి, వెంకటరమణ, సుమంత్ కుమార్, సత్యనారాయణ రావు, రామారావు.బ్రాహ్మణ పెద్దలు యావన్మంది భక్తులు విశేషంగా పాల్గొనడం జరిగింది. ప్రధాన ప్రధాన అర్చకుడు సత్యనారాయణ స్వామి, పంచరత్నం సుమంత్ కుమార్, రామకృష్ణ, కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

# రిషి విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని రిషి విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రిషి విద్యాలయ విద్యార్థుల ప్రసంగాలు, గెటప్ ఆకటు కున్నాయి. ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితం, మహిళా విద్య కోసం ఆమె చేసిన పోరాటం, సమాజ సంస్కరణలపై ఆత్మవిశ్వాసంతో ప్రసంగాలు చేశారు. విద్యార్థుల వేషధారణ, సంభాషణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ "సావిత్రిబాయి పూలే ఆదర్శాలు ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలి. ముఖ్యంగా బాలికలు విద్యలో ముందుకు రావడానికి ఆమె స్ఫూర్తి ఎంతో అవసరం" అని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి సావిత్రి బాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలు సామాజిక అవగాహన, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని పేర్కొన్నారు. డీన్ భాస్కర్, సిఏఓ రవీంద్ర ఏవో రంగారెడ్డి మహిళ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మవరంలో క్రికెట్ అకాడమీ

**- ప్రారంభించిన హరీష్ బాబు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో క్రీడా రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా ఏర్పాటు చేసిన ధర్మవరం క్రికెట్ అకాడమీని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శనివారం ఘనంగా ప్రారంభించారు. ధర్మవరం క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు నరేష్ మరియు దినేష్ ఆహ్వానం మేరకు మార్కెట్ యార్డ్ వెనుక వైపు ఏర్పాటు చేసిన ఈ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, యువ క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడంలో ఇలాంటి అకాడమీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం కూడా క్రీడా రంగంలో ముందుకు రావడం యువతకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. అలాగే ధర్మవరం క్రికెట్ అకాడమీ ద్వారా స్థానిక యువతకు నాణ్యమైన శిక్షణ, ఆధునిక సౌకర్యాలు అందించడం ద్వారా రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ అకాడమీ స్థాపనకు కృషి చేసిన నరేష్, దినేష్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీసయ్యద్ షబ్బుద్దీన్ మరియు భీమలింగ రెడ్డి, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, పలువురు క్రీడా ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, దుబ్బార్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాకే నారాయణస్వామి గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దుబ్బార్లపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పోలూరు నాగరాజు గత నెలలో గుండెపోటుతో మరణించగా వారి నివాసానికి కూడా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పరంధామ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాసుపుస్తకాలు పంపిణీ



రాప్తాడు మేజర్ న్యూస్ :ప్రభుత్వం మీ భూమి మీ హక్కు ద్వారా రైతులందరికీ రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో రాజ ముద్ర తో కూడిన పట్టా దారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తోందని తహాసిల్దార్ విజయకుమారి , రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ అన్నారు . శనివారం మండల పరిధిలోని గాండ్లపర్తి గ్రామంలో వీఆర్వో రామాంజనేయులు ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా తాసిల్దార్ విజయ కుమారి మాట్లాడుతూ రిసర్వే జరిగిన గ్రామాల్లో 90 శాతం సమస్యలు పూర్తయ్యాయని ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని నాలుగవ విడత రి సర్వేకు రైతుల సహకరించాలని తెలిపారు అనంతరం రైతులకుపాస్ పుస్తకాలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సర్వేయర్ రామాంజనేయులు , తెదేపా నాయకులు క్లస్టర్ నారాయణస్వామి , యూనిట్ ఇన్చార్జ్ నారాయణస్వామి ,సర్పంచ్ నరేష్ తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ ఆపాలి..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మెడికల్ కాలేజీలలో ప్రైవేటీకరణ పద్ధతిని ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు జరిగిన మీడియా సమావేశం లో తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ మెడికల్ కాలేజిల ప్రవైటికరణ కార్పొరేట్ మాఫియా అని ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సిన వైద్యాన్ని, వైద్యవిద్యను కార్పొరేట్ల కు దారదత్తం చేసి పేదలకు అన్యాయం చేస్తోందని దీనికి మంత్రి సత్యకుమార్ సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. జీవో నెంబర్ 590,107,108 వెంటనే రద్దుపరిచాలని లేదంటే ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చెప్పడతామనీ ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాయకులు రాజు, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజముద్రతో రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తు వారి భూములకు రక్షణ కల్పించడం జరుగుతావుందని కూటమి నాయకులు అన్నారు. మండలములో గడ్డంతాంబుగానిపల్లి గ్రామాలలో రీసర్వే పూర్తి చేసుకొన్నా రైతులకు సంబందించిన పట్టాదారు పాస్ పుస్తకలను గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ ద్వారా అందజేశారు. 387మందికి నూతన పాసు పుస్తకాలు ఏం ఆర్ ఓ మారుతి, రెవిన్యూ అధికారుల సమక్షంలో పంపిణీ చేస్తూ రైతులకు తమ భూములపై ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి రాజముద్రతో పాస్ పుస్తకలను ఇవ్వడం జరుగుతావుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర డైరెక్టర్ సోముశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయిక్,బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పీటీసీ సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ నరసింహులు, మాజీ ఎంపీటీసీ గంగాదర్, మార్కెట్ యార్డ్ డైరక్టర్ రవి నాయక్, సింగిల్ విండో చైర్మన్ గోపాల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బెల్లాల్ చెరువు చంద్ర, జనసేన పార్టీ మండల కన్వీనర్ సంతోష్, వెంకటరెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నరేష్ యాదవ్, మహమ్మద్, ఫిరోజ్ ఖాన్, జనసేన సురేష్, క్లస్టర్ ఇంచార్జ రోహిత్, షణ్ముఖ, మొరలి, సుబహన్, నవీన్, ప్రదీప్, ప్రతాప్ నాయుడు, మరియు పార్టీ శ్రేణులు, కుటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

# పూర్తికి చర్యలు

### హంద్రీనీవా కాలువ వెడల్పును 100 రోజుల్లో చేపట్టాం..

### రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

### కూడేరు మండలం జయపురం గ్రామం వద్ద కంట్రోల్ రూమ్ నంబర్-2ను పరిశీలించిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.



**కూడేరు మేజర్ న్యూస్:-** మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తికి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం జయపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్-2లో భాగంగా రూపొందించిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ (ప్రాజెక్ట్, జూణ×) పనులలో భాగంగా మధ్యలోనే ఆగిపోయిన కంట్రోల్ రూమ్ నంబర్-2ను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 50 వేల ఎకరాలకు సంబంధించి మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును 2019లో చంద్రబాబు నాయుడు గారు మంజూరు చేశారన్నారు. నాలుగు భాగాలుగా ఉన్న ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయని, కానీ, ఆ తర్వాత వచ్చిన జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపివేసిందన్నారు. గత ఏడేళ్లలో ఈ ప్రాజెక్టులో ఒక్క మీటర్ పైప్‌లైన్ కూడా వేయలేకపోయారని, ఇది ప్రజలపై కక్ష గట్టినట్టుగా చేసిన పని అని మంత్రి విమర్శించారు. దాదాపు 80 వేల కిలోమీటర్ల పొడవు కలిగిన డ్రిప్ పైపులు, కంట్రోల్ సిస్టమ్స్, ప్రైమరీ అండ్ సెకండరీ ఫిల్టర్ లను, సంబంధించిన అన్ని పరికరాలను అన్నీ ఆ రోజే ప్రభుత్వం కొనేసిందని, ప్రస్తుతం ఆ మెటీరియల్ అంతా వృధా అయిపోతోందన్నారు. భూమిలో వేసిన పైపుల నాణ్యతను పరీక్షించడానికి సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) కి పంపామని, వారి నివేదిక ఆధారంగానే పనులు ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఆనాటి శాసనసభ్యుడు పదవి కోసం పాకులాడారే తప్ప, ఈ ప్రాజెక్టు గురించి కనీసం అడగలేదని విమర్శించారు. అసమర్థులకు ఓటు వేస్తే ప్రజల జీవితాలకే కాదు, భవిష్యత్ తరాలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా కాలువ వెడల్పును 100 రోజుల్లో అభివృద్ధి చేశామని, గతంలో ఒక పంపుతో నడిచే వ్యవస్థను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి హయాంలో స్ట్రక్చర్లు కట్టి 12 మోటార్లు నడిచే స్థాయికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.



1994లో తాను మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు సీఎం చంద్రబాబు గారు ఇజ్రాయిల్ పంపారని, అక్కడ డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను అధ్యయనం చేసి రాయలసీమలో ప్రవేశపెట్టాలని సిఫార్సు చేశామని గుర్తు చేసుకున్నారు. రాయలసీమ ప్రాజెక్టులన్నింటిపై చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. అంతకుముందు జల్లిపల్లి, కొర్రకోడు గ్రామాల్లో నాయకులు, ప్రజలు పెద్దఎత్తున మంత్రికి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. లిఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ సీఈ నాగరాజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మహబూబ్ భాష, ప్రాజెక్ట్ డిఈఈ వెంకటరమణ, ఏఈఈ నాగభూషణం, మధుకర్, నరేష్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, అగ్రనమిస్టు రమణారెడ్డి, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన

## పట్టాదారు పాసుపుస్తకాన్ని

# మీకు అందిస్తున్నాం

- ◆మీఆస్తి మీసొంతం.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధి
- ◆రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట
- ◆చెత్తపై పన్ను విధించిన వ్యక్తి జగన్
- ◆ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి మీ పట్టాదారు పాపుస్తకంపై ఆయన ఫోటో,మీ రిజిస్ట్రేషన్ పత్రాలను వారివద్ద ఉంచుకొన్నారని,నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టాదారు పాసుపుస్తకంపై ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నారని, మీఆస్తి మీసొంతమని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శనివారం కదిరిరూరల్ పరిధిలోని కె.కుంట్లపల్లి నందు ఎంపీడీఓ పోలప్ప, తహశీల్దార్ మురళిక్రిష్ణల ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాజకీయ నాయకులఫోటోతో కూడిన పాసుపుస్తకాలు ఇచ్చారని, మీ ఆస్తిని వారిఆస్తిగా భావించారని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు తాను అధికారంలోకి వస్తే రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం ఇస్తామని ఇచ్చి, నేడు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగానే ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వీకరించారు. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కంటే ముందుగానే జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ చార్జీలను పెంచి షాకిచ్చారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ ట్రూఆప్ చార్జీలు వేయలేదని, విద్యుత్ చార్జీలను తగ్గించారని తెలిపారు. అలాగే కొన్ని లక్షల చెత్తను వేసి వెళ్లియాడని, దానికి కూడా క్లియర్ చేస్తున్నామని, చెత్తపై పన్ను వేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త వేసిన పన్నును రద్దు చేశారన్నారు.



జగన్ హయాంలో రోడ్లకు గంపెడు మట్టిని వేయలేదని, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు రోడ్లనే నిర్మిస్తున్నారని, గత 18నెలలో కాలంలో నియోజకవర్గంలో చాలా గ్రామాలకురోడ్లను నిర్మించడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌లకు ప్రజలపై ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా తలుపుల మండలానికి నీరు ఇచ్చి చెరువులకు నీటిని నింపామన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు సంతోషంగా ఉంటే ఆయనకు నచ్చదని విమర్శించారు. ప్రజలు బాగుండాలన్న ఆలోచన ముఖ్యమంత్రిది అన్నారు. కె.కుంట్లపల్లి, చలమకుంట్లపల్లి, పందులకుంట పంచాయతీల ప్రజలు బాగుండాలని కోరుకొంటున్నానని, మీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, వచ్చే ఎన్నికలలో అయినా మీకు అండగా నిలవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామంలోని ఒంటరి మహిళ వచ్చే నెల నుంచే పించన్ ఇచ్చేలాచూడాలని ఎంపీడీఓ పోలప్పకు ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో రస్తా సమస్యల రెండు ఫిర్యాదులు వచ్చాయని, వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీఓను కోరారు. అలాగే ఎన్టీఆర్ పక్కా గృహాలు ఇవ్వాలని వినతులు వచ్చాయని, వారికి తప్పకుండా ఇంటిపట్టాతో పాటు పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. 2004-09 కాలంలో నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని, దీనిపై విచారణ చేయాలని హౌసింగ్ శాఖ మంత్రికి విన్నవించామని, అప్పటి బాధితకలకు కూడా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. సమావేశంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ, డీఎల్‌డీఓ వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, చలమకుంట్లపల్లి కార్యదర్శి సంయుక్త, వీఆర్వో నాగరాజు, సచివాలయ ఉద్యోగులు వసంతరెడ్డి, పృధ్వి, రుక్సానతో పాటు మాజీ ఎంపీపీ చక్రవర్ధన్‌రెడ్డి, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, తెదేపా మండల కన్వీనర్ హరి,ఎద్దుల క్రిష్ణమూర్తి, రమణ, మనోహర్, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి.

### జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్



**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పనిచేస్తూ ఖచ్చితమైన వార్తలను ప్రచురిస్తూ, నిజాలను నిర్భయంగా వెలికి తీసి వాస్తవాలను ప్రజలకు అందిస్తున్న నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను శనివారం స్థానిక పట్టణంలోని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ కలసి నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి,క్రిస్టియన్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు నరసింహ, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంగనాథ్,పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, చిరంజీవి, అశ్వత్థ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను

### ఆవిష్కరించిన సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు మేజర్ న్యూస్ :- కూదేరు మండలం చోలసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డే రమాదేవి శనివారం సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న సూర్య దినపత్రికను అభినందించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డే రమాదేవి, వడ్డే రాజు, చోళ సముద్రం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధి కారులు తిరుపాల్ నాయక్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్రి, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకురాలు అని తెలిపారు. సావిత్రిబాయి పూలే, తన భర్త జ్యోతిబా పూలేతో కలిసి స్త్రీలు, అణగారిన వర్గాల విద్య కోసం అలుపెరగని పోరాటం చేశారని, మొదటి మహిళా పాఠశాలను స్థాపిం చారని, కుల,మత,లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, వితంతు పునర్వివాహాలు, కులాంతర వివాహాలను ప్రోత్సహించారన్నారు. విద్యార్థినిలు గొప్ప ఉన్నత చదువులు చదివి, ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి. ఉపాధ్యాయురాలు బి.రెడ్డెమ్మను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## పాసు పుస్తకాలు పంపిణీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామం లో శనివారం రైతన్నలకు ఈ పాసు పుస్తకాలను రెవెన్యూ అధికారులుసమావేశం ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. తాసిల్దార్ రవినాయక్, సర్పంచ్ నాగరాజు చేతులు మీదుగా రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ను అందించారు. భూ సమస్యలను త్వరగతిన పరిష్కారం చేసే లక్ష్యంతో రిసర్వే పూర్తి అయినా గ్రామాల్లో ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల భూ సమస్యలపై అధికారులు ప్రజలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మిదేవి, వీఆర్వో ముబారక్, తదితరులు పాల్గొన్నారు.

# నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేయాలి

## జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: - 2026 లో శ్రీ సత్యసాయి జిల్లాలో నేర నివారణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ సతీష్ కుమార్ పోలీసు అధికారులకు సూచించారు.శనివారం పుట్టపర్తిలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పీ వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. దొంగతనాలు, ప్రాపర్టీ సంబంధిత కేసులను వేగంగా చేధించి రికవరీ శాతాలను పెంచాలని, బాధితులకు న్యాయం జరగాలన్నారు. ప్రతి రౌడీషీట్, సస్పెక్ట్ షీట్‌కు సంబంధించిన పూర్తి సమాచారం (ఫోటోలు, ఆధార్, బ్యాంకు వివరాలు, ఫోన్ నంబర్లు, జియో ట్యాగింగ్ చేసిన లొకేషన్లు) ను తప్పనిసరిగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ పునరావృతంగా కేసులు నమోదవుతున్న నేరస్తులపై జిల్లా బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.మంచి ప్రవర్తనతో కేసులు లేని రౌడీషీటర్లను సమగ్రంగా రివ్యూ చేసి రౌడీషీట్‌ల నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పెండింగ్ కేసులను తగ్గిస్తూ దర్యాప్తులను వేగవంతం చేయాలని,మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేయాలన్నారు.పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని,పోక్సో, బాలికల మిస్సింగ్, గ్రేవ్ కేసులుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రతి కేసులో ఈ-సాక్ష్య యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు.నూతన ఎస్సైలు మరింత బాధ్యతతో పనిచేయాలన్నారు.కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసులు త్వరగా ట్రయల్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని,విజిబుల్ పోలీసింగ్ మరింత బలోపేతం చేయాలన్నారు.ఫోర్జరీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,క్రైమ్ బాగా తగ్గించాలన్నారు.జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో పర్యటించి ప్రజలతో కలిసి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకో వాలన్నారు.డ్రోన్ల ద్వారా అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. బోర్డర్ చెక్‌పోస్టులలో సీసీ కెమెరాలు ఏర్పాటు,నిరంతరం నిఘా, వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. ఆటోలలో మైకుల ద్వారా పోక్సో, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్ పై దృష్టి పెట్టాలని, కౌన్సిలింగ్ నిర్వహిం చాలని,ప్రధాన కేసుల్లో ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు.నైట్ పోలీసింగ్ ఎక్కువగా చేయాలన్నారు. రాత్రి 11 గంటల పైన రోడ్లపై అనవసరంగా తిరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ పిటిషన్లను విచారించి నిజమైన బాధితులకు న్యాయం చేయాల న్నారు. ప్రజలకు మరింత మంచి జరిగే విధంగా పోలీసులు బాగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు. కోర్టుకు సంబంధించిన వివిధ కేసులు,సమస్యలపై పోలీస్ అధికారులకు, ఏడిడి లు,పిపి లు న్యాయ సలహాలు తెలియజేశారు.ప్రశంసలు అవార్డులు:2025 లో అన్ని విభాగాల్లోవివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన 8 మంది డిఎస్పి ,సీఐ,ఎస్ఐ, కానిస్టేబుళ్లు, హోంగార్డులకు జి ఎస్పీ సతీష్ కుమార్ నామినేషన్ అవార్డులు అందజేశారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో బాగా పనిచేసిన డీఎస్పీలు, సిఐలు ,ఎస్ఐలు, ఐటి కోర్, పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందించి సీల్డ్ లను అందజేశారు





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అనంతపురంలో గంజాయిపై ఉక్కుపాదం!!

**నలుగురు గంజాయి విక్రేతల అరెస్ట్!! నడిరోడ్డుపై బహిరంగ ఊరేగింపు!!**
**1టౌన్ సీఐ వెంకటేశ్వర్లు.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం .నగరాన్ని మత్తుమందుల రహితంగా మార్చాలనే లక్ష్యంతో అనంతపురం వన్‌టౌన్ పోలీసులు గంజాయి విక్రేతలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆర్డీటీ స్టేడియం వెనుక వైపు గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉన్న నలుగురిని పట్టుకుని కేసు నమోదు చేశారు.మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, గంజాయి విక్రయదారులకు కఠిన సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో, అరెస్టైన నిందితులను ప్రభుత్వాసుపత్రి నుంచి కోర్టు వరకు నడిరోడ్డుపై బహిరంగ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు నగరవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు



మాట్లాడుతూ,"నగరంలో గంజాయి, మత్తు పదార్థాల విక్రయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం లేదు. యువత భవిష్యత్తును నాశనం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు. గంజాయి విక్రేతలు, సరఫరాదారులపై నిరంతర నిఘా కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.నగరంలో గంజాయి వ్యాపారానికి చెక్ పెట్టేందుకు పోలీసుల చర్యలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మత్తుమందుల నిర్మూలనకు పోలీసులు తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా ఉండనున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రిక.. నేటి దినపత్రిక సూర్య

**.క్యాలెండర్ ఆవిష్కరణలో పలువురు వక్తలు.**



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:హిందూపురం లో ఆడంబరంగా పుర ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వ్యాపారవేత్తలు, పలువురు వైద్యులు చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూపురం టౌన్ రిపోర్టర్ నాగరాజు క్యాలెండర్ లు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజాభివృద్ధికి సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రిక, నేటి దినపత్రిక సూర్య అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా, నిజం నిర్భయంగా ప్రకటిస్తున్న సూర్యా పత్రికదినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని పేర్కొన్నారు. అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు శు భాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు ఇనయ్ తుల్లా , అయ్యప్ప స్వామి గుడి అధ్యక్షులు నంబూరి శంకర్ , కోఆర్డినేటర్ కిఫయా తుల్లా, కౌన్సిలర్ మద్దన జయరాములు , కౌన్సిలర్ రోషన్ అలీ , పల్లా లక్ష్మి కుమారస్వామి ,టిడిపి నాయకులు సుమో శీన ,డాక్టర్ అంజన్ కుమార్, డాక్టర్ అజిత్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , హెచ్ఎం గోపాల్ నాయక్ టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రాందేవ్ బ్యాంగిల్స్ అర్జున్ , వైసీపీ ఎస్ సి సెల్ అధ్యక్షులు మోహన్, టిడిపి నాయకులు నూరుల్లా , మెకానిక్ రవి, మహేష్ , నరేంద్ర ( నాని )హిందూపురం నేటి దినపత్రిక సూర్య టౌన్ రిపోర్టర్ నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ అభివృద్ధే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం..

**సోలార్ కోల్డ్ స్టోరేజ్.. కలెక్షన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట**



తనకల్లు, మేజర్ న్యూస్: రైతులకు గిట్టుబాటు ధర,నిల్వ సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలియ జేశారు. హార్టికల్చర్, ఎంఐడిహెచ్, ఆర్కేవివై వారి సహకారం తో మండల కేంద్రం లోని చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతనంగా నిర్మించిన సోలార్ కోల్డ్ స్టోరేజ్, కలెక్షన్ సెంటర్ ను ఎమ్మెల్యే కందికుంట ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో వ్యవసాయంతో పాటు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని అందిస్తూ, రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా, పంటను నిల్వ ఉంచుకు నేందుకు కోల్డ్ స్టోరే జ్‌లు, గోడౌన్‌లు, మార్కెటింగ్ సదుపా యాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఈ క్రమంలో చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సంఘం గత 9 సంవత్సరాలలో రూ.1.20 కోట్ల స్థాయికి



ఎదిగి రైతుల అభివృద్ధికి కీలకంగా నిలిచిందని ప్రశంసించారు.మరింతగా రైతాంగాన్ని ప్రోత్సహిం చాలనే ఉద్దేశంతో ఎస్ఆర్ఎల్ఎం, ఎన్ఆర్ఎల్ఎం ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటుకు రూ.15 లక్షల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. వ్యవసాయ పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాలకు తనకల్లు నియోజకవర్గం ఎప్పుడూ ముందుం టుందన్నారు.సహజ సాగు, ఆర్గానిక్ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, వీటికి మంచి ధరతో పాటు మార్కెటింగ్ సౌలభ్యం ఉందన్నారు. రైతు పదిమందికి అన్నం పెట్టే స్థాయికి ఎదగాలంటే వ్యవసాయాన్ని లాభసాటిగా మలచుకోవాలన్నారు.మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రస్తుతం రూ.1.20 కోట్ల స్థాయికి ఎదిగిందని, త్వరలోనే రూ.5 కోట్ల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోడీఆర్‌డీఏ పీడీ నర సయ్య, తహశీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో రామకుమార్, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, సంఘం అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనీఫ్ హాబీ, ఏపీఎం జయంతి, సీసీలు బాబ్జాన్, నాగార్జున, ప్రవీణ్, వెలుగు సిబ్బంది, గేమేనాయక్ తండా సర్పంచ్ కాంతమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జి పీజీ మల్లికార్జున, మాజీ సర్పంచ్ గోవిందు, ఎస్సీ సెల్ చిన్నప్ప, శ్రీనివాసులు, చంద్రప్ప, రమణ, కుళ్లాయప్ప తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంసిపిఎస్
# విధానాన్ని రద్దు చేయాలి..

**రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి...యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ ఎస్.వెంకటేశ్వర ప్రకాష్ ...**



రామగిరి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి అని రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రామగిరి మండల శాఖ వారి ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర డైరీ, వాల్ క్యాలెండర్ మరియు స్టిక్కర్ క్యాలెండర్లు ను రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్ వెంకటేశ్వర ప్రకాష్ తో కలిసి ఆవిష్కరించారు. శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రామగిరి ఎంఆర్సి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు బాల గొండ శివయ్య, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎ. వినయ్ కుమార్,, మండల గౌరవ అధ్యక్షులు గడ్డం రామ్మోహన్, జిల్లా అడిట్ కమిటీ సభ్యులు ఎం ఆదినారాయణ, రామగిరి మండల యూటీఎఫ్ నాయకులు బి .కృష్ణ తేజ, ఆర్ . గోపాల్ రెడ్డి , ఎన్ వి.శివారెడ్డి, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, సంజీవ్ కుమార్, శ్రీనివాసులు, శెట్టిపి శివారెడ్డి, సి ఆర్ రాజు , ఆదిశేషయ్య , శేష , చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది రాజా, లక్ష్మీనారాయణ యుటిఎఫ్ నాయకులతో కలసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీ వెంకటేశ్వర ప్రకాష్ మాట్లాడుతూ యుటి ఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కార విషయాలే కాకుండా, సామాజిక దృక్పథంతో సమాజ సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని, అందులో భాగంగా కరోనా సమయంలో ప్రజలకు ఆహార వస్తువులు అందజేయం, వెంటిలేషన్ సౌకర్యాలు కల్పించడం, పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించ డం, రక్త దాన శిభిరాలు ఏర్పాటు చేయడం అభిందనీయం అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యా యులకు ఐ ఆర్ 29% ప్రకటించి, వీలైనంత త్వరగా 12 వ పీఆర్ సి ని అమలు చేయాలని, ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని, సీనియర్ విధానాన్ని రద్దు చేయాలని, డిమాండ్ చేశారు.

## రైతుల హక్కులను కాలరాసిన వైకాపా
**: తెదేపా మండల కన్వీనర్ కూచి రాము**



తాడిమర్రి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం రైతుల హక్కులను పూర్తిగా కాలరాసిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కూచి రాము విమర్శించారు. శనివారం మండలంలోని తిరుమలాపురం గ్రామంలో తహశీల్దార్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో మొదటి విడతగా తిరుమలాపురం మరియు కొండమ నాయుని పాల్యం గ్రామాలకు సంబంధించిన కొత్త పాస్ పుస్తకాలు వచ్చాయని రాము తెలిపారు. ఈ వారం రోజుల పాటు రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది నేరుగా గ్రామాల్లోనే ఉండి రైతులకు పాస్ పుస్తకాలను అందజేస్తారని వెల్లడించారు. గతంలో రీ-సర్వే పేరుతో జరిగిన తప్పుల వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో స్పష్టతతో కూడిన పుస్తకాలు అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూచి రాము మాట్లాడుతూ, గత ప్రభుత్వం భూముల రీ-సర్వే పేరుతో గందరగోళం సృష్టించిందని, దీనివల్ల సామాన్య రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులకు న్యాయం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ భూ హక్కు పత్రాలు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు నాయకులు ముంటి మడుగు హర్ష వర్ధన్ , పక్కిర రెడ్డి, పాపా నాయుడు , రంగయ్య రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గోరంట్లలో
# హిందూ సమ్మేళనం



గోరంట్ల, మేజర్ న్యూస్ : నేడు గోరంట్ల పట్టణంలోని మాధవరాయ దేవస్థానంలో జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరడం జరిగింది. భారతదేశంలోనికి ఆత్మ హిందూ ధర్మ హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం కావాలని హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ 1925లో ప్రారంభించబడినది. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రయాణంలో ఘన విజయ గాథలను గుర్తుచేసుకుందాం హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మతా భావం సదర్వం పట్ల అంకితభావంతో వాటిని వికసింప చేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళన ఏర్పాటు చేయడమైనది. దీనికి మిమ్మలను కుటుంబ సమేతంగా విచ్చేయాలని సాధారంగా ఆహ్వానిస్తున్నాం. గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో హిందూ సమ్మేళనను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ దత్త నందగిరి స్వామి కోన ఆశ్రమ పీఠాధిపతి చెన్నేకొత్తపల్లి, సభాధ్యక్షులు గోరంట్ల మోహన్ రావు, సురేష్, నేషనల్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా చైర్మన్, ప్రధాన వక్త శ్రీ వివేకానంద, ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ ధర్మవరం వీరు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు.

## రహదారి భద్రత
# ప్రతి ఒక్కరి బాధ్యత..!



తాడిపత్రి, మేజర్ న్యూస్: రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వర్తించాలని తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, రాజగోపాల్ పేర్కొన్నారు. అప్పుడు మాత్రమే ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోగలమని తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మహోత్సవంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని బుగ్గ గ్రామంలో అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో అల్ట్రాటెక్ యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.వి.ఐ-1 శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ కు అతిక్రమించి వాహనాలు నడపరాదని సూచించారు.



అనంతరం పట్టణ పరిధిలోని ఎల్లనూరు నందు రోడ్డు భద్రతా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వి.ఐ-2 రాజగోపాల్ మాట్లా డుతూ ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెంట్ వాడాలని తెలిపారు. అతివేగం ప్రమాదకరమని అన్నారు. మైనర్లు కు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ కర్మాగారయాజమాన్యం, పట్టణ ఎస్సైలు గౌస్, దయాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
**- విశ్వదీపసేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం**



శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ (సావిత్రి బాయి పూలే జయంతి) శనివారం వేల్పుమడుగు ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు విజయ వాణి ని సత్కరించడం జరిగింది. విశ్వ దీప సేవా సంఘం ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిబాపూలే సహకారంతో స్త్రీల విద్య కోసం 1848 వ సంవత్సరంలో దాదాపు 52 పాఠశాలలు స్థాపించి మహిళలకు అభ్యున్నతి కోసం కృషి చేసి భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగాను మహిళ కోసం ఎన్నో పోరాటాలు చేసి వారిపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసిన మహిళ సావిత్రి బాయి పూలేనన్నారు. గాజుల సురేష్ మాట్లాడుతు విద్యార్థులు సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుచుకుంటూ ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేశారు సన్మాన గ్రహీత విజయవాణి మాట్లాతు మహిళలు ధైర్యంగా సమాజ అభ్యున్నతి కోసం ముందుకు వచ్చి ఇప్పటినుండే విద్యార్థినిలు అభివృద్ధి కోసం వారిలో మనోస్థైర్యం పెంపునకు మహిళ కృషి చేయాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామాచారి సేవా సంఘం సభ్యులు అక్కులప్ప, చంద్రశేఖర్ సూరి సభ్యులు పాల్గొన్నారు

## కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ప్రత్యేక పౌర్ణమి పూజలు
**భక్తాదులకు అన్నదానం, శివదీక్ష స్వాములకు భిక్ష**



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలోని తూర్పు చెరువు సమీపంలో ఉన్న శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు శనివారం పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం భక్తిశ్రద్ధలతో అలరారింది.పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, మహా మంగళ హారతులతో కార్యక్ర మాలు కొనసాగాయి. అనంతరం కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన సేవ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పలు రకాల వంటకాలతో వచ్చిన భక్తులకు ఆత్మీయంగా ఆతిథ్యం అందించారు.ప్రత్యేకంగా శివదీక్ష స్వాములకు భిక్ష సమర్పించి, వారి ఆశీర్వాదాలను ఆశ్రమ నిర్వాహకులు గ్రామస్తులు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తులు మరియు గ్రామస్తులు తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు, పెద్దల జ్ఞాపక దినాలు వంటి శుభ సందర్భాలలో ఈ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. అన్నదానం మహాదానం అనే సదుద్దేశంతో ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాతి రెడ్డి నాగరాజు, రామకృష్ణారెడ్డి, శివయ్య, సురేంద్రతో పాటు పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆశ్రమంలో నిర్వహించిన ఈ పౌర్ణమి పూజలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన నిమ్మల విద్యాధరణి



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల ఉపాధ్యాయ సంఘయూటీఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ యంపిపి విద్య ధరణి ఆవిష్కరణ చేసారు. ఏం ఆర్ సి ప్రాంగణమందు ఉపాధ్యాయ సంఘశీ(యు టి ఎఫ్) గోరంట్ల మండలం మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ముఖ్య అతిథిగా ఆహ్వానించి యుటిఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఏంఈఓ 1, 2 జాన్ రెడ్డిప్ప, గోపాల్ గసంఘం నాయకులు, కలసి ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా ఇంటింటికి తిరుప్పావై కార్యక్రమం..!



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు శ్రీనివాసరెడ్డి,నాగలక్ష్మమ్మల ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా 19రోజు శనివారం ఇంటింటికి తిరుప్పావై కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ చింతల వెంకటరమణ స్వామి అర్చకులు శ్రీ చింతల రాయన్ అత్యంత భక్తిశ్రద్ధలను శ్రీ రంగనాథ స్వామి, శ్రీ గోదాదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి తిరుప్పావై విశిష్టత గురించి క్షుణ్ణంగా వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి

# ఆశయాలను కొనసాగిద్దాం

### ప్రజా ఉద్యమాలు ప్రతిఘటన ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి వీరి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డి కామ్రేడ్ రా మస్వరూపరెడ్డి అమరత్వం వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి నినాదాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఐఎఫ్టియు నగర కమిటీ అధ్యక్షులు దావిద్ వహించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, అధ్యక్షుడు ఏసురత్నం, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర , జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, ప్రజా కళా మండలి రాయలసీమ కార్యదర్శి చంద్రప్ప ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనంతపురం కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డిని 1/1/2013 సంవత్సరమున మిస్సమ్మ కాలనీ స్థలాలను భూములను కబ్జా చేయాలని ప్రయత్నించిన అప్పటి కాంగ్రెస్ రాజకీయ గుండాల చేత అత్యంత అమానుషంగా హత్య చేయబడినారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామ్రేడ్ రామ్ స్వరూపరెడ్డిని 23/12/2017 తేదీన విచ్చిన్నకర శక్తులు రౌడీలు అత్యంత కిరాతకంగా హత్య చేయడం జరిగినది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కుమారుడిని విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ ఉండంగానే హత్యలకు గురికావడం అత్యంత బాధాకరమైనది. ఇప్పటికి పార్టీ కార్యకర్తలు, కార్మికులు, వివిధ కాలనీ ప్రజలు జీర్ణించుకోకుండా ఉన్నారు. జిల్లాలో విప్లవ ఉద్యమాన్ని అన్ని వర్గాల ప్రజల్లోనికి తీసుకువెళ్లడంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి ముందు భాగాన నిలిచినారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నాగిరెడ్డి కాలనీ జనశక్తి నగర్ భగత్ సింగ్ కాలనీ రామయ్య కాలనీ ఎల్బీనగర్ కళావతమ్మ కాలనీ దాదాపుగా 20 కాలనీలను ఏర్పాటు చేయడం జరిగినది. సోమిందేపల్లి ప్రాంతంలో శోత్రం భూములను ఆక్రమించి వందలాదిమంది వ్యవసాయ



కూలీలకు పంచడం జరిగినది. మున్సిపల్ కార్మికులకు బైపాస్ హమాలీ కార్మికులకు గుత్తి రోడ్డు హమాలీ కార్మికులకు సత్యసాయి నీటి సరఫరా కార్మికుల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వారికి రావలసిన వేతనాలను బెన్ఫిట్స్ ని ఇప్పించడంలో కీలకంగా వ్యవహరించినారు . ఈయన మరణం అనంతపురం జిల్లా విప్ల ఉద్యమానికి తీవ్ర లోటుగా ఉన్నది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో 2026 మార్చి కి మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేస్తామని దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టు నాయకులను కార్యకర్తలను ఆదివాసులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం జరుగుతున్నది. ఆదివాసులు నివసిస్తున్న దండకారణ్యం ప్రాంతంలో లక్షల కోట్ల రూపాయలు విలువగల సహజ నిక్షేపాలను ఆదాని అంబానీ జిందాల్ మిట్టల్ బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పడం కోసమే విప్లవ ఉద్యమాన్ని అణిచి వేయడం కోసం ఐదు లక్షల పారా మిలిటరీ దళాలను ఉపయోగించడం జరుగుతున్నది. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతున్నది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదికి వచ్చి తమ నిరసనను తెలపడం జరుగుతున్నది. ఐఎఫ్టియు నగర ఉపాధ్యక్షులు నాగరాజు , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ సూరి గుత్తి రోడ్డు హమాలి యూనియన్ నాయకులు రామకృష్ణారెడ్డి నాయుడు , బళ్లారి బైపాస్ హమాలి యూనియన్ నాయకులు రామిరెడ్డి లింగమయ్య బాలు, గార్లదిన్నె మండల నాయకులు అరుణోదయ కళాకారుడు ముత్యాలు, కూడేరు మండల నాయకులు రాజేష్, జనశక్తి నగర్ మాబు, రామి రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ ప్రజలు ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రాందాస్ నారాయణ మహేష్ ఈశ్వరయ్య లక్ష్మీనారాయణ దాదాపుగా వందమంది ప్రజలు పాల్గొనడం జరిగినది.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన రాధా యాదవ్



అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 03 గుంతకల్లు పట్టణంలోని లైఫ్ లైన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుత్తి మండలం దొండపాడు కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ టీ ఓబన్న యాదవ్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధా యాదవ్ శనివారం పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల ఆయన ఆసుపత్రిలో చేరిన విషయాన్ని తెలుసుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు.

## విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం



అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 03గుత్తి డివిజన్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఆర్ఎస్ రోడ్డు లోని వసుధ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల కంపెనీ సెక్రటరీ మస్తానయ్య మరియు రీజనల్ సెక్రెటరీ మల్లెల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగినది అనంతరం గుత్తి డివిజన్ జనరల్ బాడీని ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా గుత్తి డివిజన్ ప్రెసిడెంట్గా సుధాకర్ సెక్రటరీగా తిప్పరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్ష్మీనారాయణ జాయింట్ సెక్రటరీగా నగదాని కృష్ణ ప్రసాదు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల సమస్యలను వెంటనే పరిష్కరించండి





### కనగానపల్లి మండల అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

### -ముత్తవకుంట్లలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే సునీత

### -తహసీల్దార్ పని తీరుపై పలు ఫిర్యాదులు

### - నాలుగు రోజుల వ్యవధిలో తండ్రీ కొడుకుల మరణంపై ఎమ్మెల్యే సునీత దిగ్భ్రాంతి, పరామర్శ

రాప్తాడు మేజర్ న్యూస్: కనగానపల్లి మండలంలో ఇళ్ల పట్టాల సమస్యలను పరిష్కరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని ముత్తవకుంట్ల గ్రామంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు అలాగే గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ముత్తవకుంట్లలో గ్రామస్తుల విన్నపం మేరకు దేవాలయం నిర్మించామని, అలాగే కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ కావాలని కోరగా.. దానిని కూడా మంజూరు చేశామన్నారు. కొన్ని గ్రామాల ప్రజలు తహసీల్దార్ ఇళ్ల పట్టాల విషయంపై స్పందించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో మాట్లాడి ఇళ్ల పట్టాల విషయంలో సమస్యలను క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా రెవెన్యూ పరమైన సమస్యల విషయంలో ప్రజలను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని సూచించారు. మరోవైపు ముత్తవకుంట్ల గ్రామంలో నాలుగు రోజుల వ్యవధిలో నరసింహులు, మల్లికార్జున అనే తండ్రి కుమారులు ఇద్దరు మరణించడం విషాదం నింపింది. మొదట అనారోగ్యానికి గురై కుమారుడు మల్లికార్జున మరణించగా.. అతని జ్ఞాపకాలతో తండ్రి కూడా నాలుగు రోజుల తర్వాత మరణించారు. ఈ నేపథ్యంలో వారినివాసానికి మండల గ్రామ నాయకులతో వెళ్లి పరామర్శించారు. తండ్రి కొడుకులు ఇలా నాలుగు రోజుల వ్యవధిలో చనిపోవడం చాలా బాధాకరమని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన సరిపూటి నారాయణమ్మ, సరిపూటి వెంకటరాముడుని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా మద్దెలచెరువు సూరి 15వ వర్ధంతి

### -నివాళులర్పించిన వైకాపా నాయకులు అభిమానులు

**కనగానపల్లి మేజర్ న్యూస్** :మద్దెల చెరువు సూరి 15వ వర్ధంతిని గంగుల భానుమతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని మద్దెలచెరువు సూరికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి గంగుల సుధీర్ రెడ్డి, బుక్కచెర్ల నల్లపురెడ్డి , మాజీ సర్పంచ్ ఆలమరప్ప గౌడ్ , నాగార్జున, రాము తదితరులు పాల్గొన్నారు.



## నిమ్న వర్గాల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే విశేష కృషి - బిజెపి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నగరంలోని జడ్పీ ఆవరణంలో ఉన్న ఆమె విగ్రహానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యల్ నాగేంద్ర ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరై మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని, అంటరానితనం, కుల వివక్షకు, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా చైతన్యం తీసుకొచ్చిన తొలి మహిళా ఉపాధ్యాయురాలని కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని , ఆ రోజుల్లోనే స్త్రీల విద్య ప్రాధాన్యతను తెలియజేసిన మహనీయురాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, యస్సి మోర్చా నాయకులు శాంత కుమార్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశోక్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, శివప్రసాద్ , గణేష్, కాటమయ్య, నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము. అన్న ప్రసాద సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకలు చేయించుకుని మొక్కుబడును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారులు యు వీరన్న, వి మల్లికార్జున శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరము పనిచేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి కోటేశ్వరప్ప, రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరాజులు మాట్లాడుతూ లీప్ యాప్ నందు టెక్నికల్ సమస్యలు, సర్వేర్ సమస్యలు పరిష్కరించకుండా హెచ్ఎం లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని వారు ఖండించారు. 100 డేస్ ప్రోగ్రాం సజావుగా జరుగుతున్న సమయం లో ఇలా మానసిక వేధనకు, తీవ్ర ఒత్తిడి గురి చేస్తున్నారు. వెంటనే షోకాజ్ నోటీసులు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పవన్ మురళి, ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను మా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు, భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, మల్లికార్జున, రామలింగాదేవి, పద్మజ బ్రహ్మేశ్వరి, సునీత, హేమలత, రాజేశ్వరి, వాణిశ్రీ, రవి వర్మ, ఏఆర్ నాయుడు, రాము నాయుడు, లక్ష్మణరావు, చంద్రశేఖర్, దాసు నాయక్, గోపాల్ నాయక్, నగేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండల శాఖ ఏపీటీఎఫ్ డైరీ.. క్యాలెండర్ ఆవిష్కరణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారి హరిక్రిష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంకం పల్లి ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ వారి ఆధ్వర్యంలో ఏపిటిఎఫ్ బెలుగుప్ప మండల శాఖ డైరీ మరియు క్యాలెండర్ ను బెలుగుప్పలో ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండల శాఖ అధ్యక్షుడు జి రాము, ప్రధాన కార్యదర్శి ఏ మోహన్ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి తిప్పేస్వామి, జిల్లా కౌన్సిలర్ చెక్కేతిప్పేస్వామి, సీనియర్ ఏపీటీఎఫ్ కార్యకర్తలు నాగేంద్ర, రాము, నాగార్జున, గంగాధర్ నాయుడు, విశ్వనాథ్, వనిత, మహిళా ఉపాధ్యాయులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది.







## భక్తిశ్రద్ధలతో.. గంధం- ఉరుసు వేడుకలు

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలంలో రాచానపల్లి దర్గాగా పేరు గాంచిన హజరత్ సయ్యద్ బాషా వలీషా చిస్తి ఉల్ ఖాదరి దైవ స్వరూపుల వారి గంధం ,ఉరుసు ఉత్సవ వేడుకలు శని వారం కొడిమి గ్రామం శివారు ప్రాంతంలో ఘనంగా జరిగాయి.బనగానపల్లెకు చెందిన హజ్రత్ సయ్యద్ అహ్మద్ బాషా ఖాదరి స్వామివారి తనయులు సద్గురులు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాదుషా ఖాదిరి స్వామి వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా హిందూ, ముస్లిం సోదరులు సమైక్యంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.ఈ సందర్భంగా దర్గా లోని దైవ స్వరూపుల సమాధిపై చాదర్ గంధం పన్నీరు వంటివి ఏర్పాటు చేశారు. ఫకీర్ల విన్యాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, దరూద్ షరీఫ్ ,నాతే షరీఫ్ ,ఆధ్యాత్మిక, ధార్మిక చింతన మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాక దర్గా వద్ద ఎంతో నేత్రానందంగా ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలు, పూల డెకరేషన్ల అలంకరణ, మేళ తాళాలు ఆకర్షణీయంగా వున్నాయి. ముస్లిం జమాత్ పెద్దలు, వివిధ మసీదు మదరసాలకు చెందిన విద్యార్థులు, భక్త జనులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గం లో వెలిసిన ఈ దర్గా సుమారు 750 వందల సంవత్సరాల చరిత్ర గలిగిన ఈ మహనీయుని దర్గా మరుగున పడి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని సమయంలో చెందిన స్వామి వారు దర్గాను గుర్తించి వారి శిష్య బృందంతో కలిసి దర్గాను వెలుగులోకి తెచ్చారు. అప్పటినుండి వీరి తనయులు సద్గురు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాదిరి స్వామి వారి ఆధ్వర్యంలో ఈ దర్గా ప్రస్తుతం దినదినాభివృద్ధి చెందుతున్నది. వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు ఈ దర్గాను సందర్శించి తమ తమ మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. దర్గా సమాధిపై ఉన్న వేపచెట్టు ఆకు సర్వరోగ నివారిణిగా భక్తుల్లో విశ్వాసాన్ని నెలకొని ఉంది. భాషావలి మహనీయుడు కరుణిస్తే అన్ని కష్టాలు తీరుతా అనే నమ్మకం ప్రజల్లో ఉందని పూర్వీకులు చెబుతుంటారు. హ స న త్ దర్గా కమిటీ నేతృత్వంలో కొడిమి దర్గా వద్ద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. భక్తి విశ్వాసాలను పెంపొందిస్తున్న ఈ పుణ్యక్షేత్రం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించవలసి ఉంది. హసనత్ దర్గా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఉత్సవాల్లో పాల్గొని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.





## సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమా విద్యా స్ఫూర్తి కొనసాగిస్తాం : యుజేఏసి



**అనంతపురము, మేజర్ న్యూస్ :** భారతీయ మహిళా విద్యా ఉద్యమంలో మైలురాళ్లుగా నిలిచిన ఇద్దరు మహనీయురాళ్లు సావిత్రిబాయి పూలే (జనవరి 3) మరియు షేక్ ఫాతిమాల (జనవరి 9) జయంతుల సందర్భంగా యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ (అసోసియేషన్ ఆఫ్ మైనార్టీ) స్మరించుకుంటూ ఘనమైన నివాళి కార్యక్రమాన్ని నిర్వహించింది.సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహాత్మా జ్యోతిరావు పూలే భార్యగా అణగారిన వర్గాలు, ముఖ్యంగా మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన మహోన్నత వ్యక్తి. 1848లో పూణెలో బాలికల కోసం భారతదేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించి, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. అదే స్ఫూర్తితో షేక్ ఫాతిమా షేఖ్, భారతదేశంలో తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా, పూలే దంపతులతో కలిసి దళిత, మైనార్టీ బాలికలకు విద్యను అందించడంలో కీలక పాత్ర పోషించారు. వీరిద్దరూ సామాజిక సంస్కరణలకు, లింగ సమానత్వానికి, విద్యా విప్లవానికి ప్రతీకలుగా నిలిచారు. ఈ రెండు జయంతులను ఒకేసారి జరుపుకోవడం ద్వారా మైనార్టీ సమాజంలో మహిళా విద్యా హక్కుల పట్ల చైతన్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ మైనార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా షేఖ్ ఆశయాలను గుర్తుచేసుకుంటూ, నేటి సమాజంలోనూ మైనార్టీ మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు విద్యే ఏకైక ఆయుధమని ఒక్కస్వరంతో ప్రకటించారు.ఈకార్యక్రమంలో కన్వీనర్ సి. జాఫర్, నగర మేయర్ వసీం, కాంగ్రెస్ నాయకులు దాదా గాంధీ, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు రిజ్వాన్, కార్పొరేటర్ సైఫుల్లా బేగ్, నదీం అహ్మద్, అలీ చాంద్ బాషా, దాదా ఖలెందర్, మహ్మద్ అలీ, షమీ, బాబా తదితరులు పాల్గొని వీరి సేవలను కొనియాడారు. వక్తలు మైనార్టీ సమాజంలో విద్యా రంగంలో ఇంకా ఎదుర్కొంటున్న అడ్డంకులను తొలగించేందుకు పూలే దంపతులు, ఫాతిమా షేక్ చూపిన మార్గంలో పయనించాలని పిలుపు ఇచ్చారు.అనంతరం యుజేఏసి ఈ నివాళి కార్యక్రమం ద్వారా సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమా ఆదర్శాలను యువతలోకి తీసుకెళ్తామని, మైనార్టీ సమాజంలో విద్యా ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# మార్గదర్శకాలను పాటిస్తూ సమస్యలను పరిష్కరించుకోవాలి

## ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బడి పిల్లలకు మెరుగైన విద్యా బోధన చేస్తూ, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కరించుకునే దిశగా చర్యలు చేపట్టాలని వజ్రకరూరు ఎంఈఓ 1, 2 చాపిరి ఎర్రి స్వామి, తిమ్మప్ప, వజ్రకరూరు క్లస్టర్ హెచ్ఎం స్వర్ణలత తెలిపారు. శనివారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద వారు ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్. ధనుంజయ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ డైరీలో ఎంతో విలువైన సమాచారం ఉందని, ప్రతి ఉపాధ్యాయునికి ఉపయుక్తంగా ఉంటుందని గుర్తు చేశారు. మండలంలోని ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ, మెరుగైన విద్యా బోధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎంఈఓ 1 చాపిరి ఎర్రి స్వామి మాట్లాడుతూ బాధ్యతలు హక్కులతో ముడిపడి ఉన్నాయని, ప్రతి హక్కు బాధ్యతను గుర్తు చేస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని చెప్పారు. ఎంఈఓ 2 తిమ్మప్ప మాట్లాడుతూ బడి పిల్లలకు నాణ్యమైన విద్య అందించి మండలంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని తెలిపారు. క్లస్టర్ హెచ్ఎం స్వర్ణలత మాట్లాడుతూ ఏపీఎఫ్ డైరీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేశులు, ఏ రాజేష్, జి. దేవేంద్ర, అబ్దుల్ ఖాదర్, రామాంజనేయులు, కుల్లాయి స్వామి, లింగమూర్తి, రవి, బి సుధాకర్, కె నాగరాజు, ఎం బి ఎం సుధాకర్, శంకర్, గౌస్ పీరా, లాలూ సాబ్, తలారి రామాంజనేయులు, మధు, చంద్ర, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలపల్లె యందు ప్రధానోపాధ్యాయులు బసవరాజు అధ్యక్షతన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రీ పురుషోత్తం ఫిజిక్స్ ఉపాధ్యాయులు సావిత్రి బాయ్ పూలే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించటం జరిగింది. ఉపాధ్యాయిని భావన ఆడపిల్లలు చదువుకోవడం ద్వారా మాత్రమే తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోగలరని కావున ప్రతి ఆడపిల్ల తప్పకుండా చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ కుమార్,రామాంజనేయులు, రాధా, జగన్ మోహన్, మాధవి, చంద్రశేఖర్, గోపాల నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలపై విచారణ కమిటీ నియమించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డికి ఏఐఎస్ఏ జాతీయ ఉపాధ్యక్షులు వేమన శనివారం నగరంలో వినతి పత్రం అందజేశారు. యూనివర్సిటీలో నిధుల దుర్వినియోగం, అక్రమ నియామకాలు, పరిపాలనా అవకతవకలు జరగడం వల్ల విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, గతంలో అసెంబ్లీలో విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని ప్రభుత్వం గౌరవించి, స్వతంత్ర విచారణ కమిటీని తక్షణమే నియమించి, అవినీతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ యస్ ఏ జిల్లా ఉపాధ్యక్షుడు భీమేష్, నాయకులు సుంక నాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# మరోసారి జగన్ వచ్చి ఉంటే.. మీ భూములు ఉండేవి కాదు

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు

**ముత్తవకుంట్లలో ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ**

**జాయింట్ ఎల్.పి.ఎం భూముల విషయంలో పంతానికి పోవద్దన్న ఎమ్మెల్యే**

**స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అందరికీ పాసుపుస్తకాలు ఇస్తామన్న ఆర్డీఓ మహేష్**

కనగానపల్లి మేజర్ న్యూస్ : ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రైతుల పాసుపుస్తకాలపై తన బొమ్మ వేసుకున్నారని.. ఇంకోసారి అధికారం ఇచ్చి ఉంటే మీ భూములపై రుణాలు కూడా తీసుకునే వారని వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. మీ భూమి- మీహక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె నియోజకవర్గంలో ప్రారంభించారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్లలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఆర్డీఓ మహేష్, రెవెన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఆర్డీఓ మహేష్ మాట్లాడుతూ పాసు పుస్తకాలు కొందరికే ఇస్తున్నారన్న అపోహలు వద్దన్నారు. ఇప్పటికే సింగల్ ఎల్.పి.ఎం గా ఉన్న వాటిపై సర్వే చేయించి పాస్ బుక్కులు ఇస్తున్నామన్నారు. ఇంటి వద్దకే వచ్చి.. మీకు వీటిని అందిస్తారన్నారు. అయితే జాయింట్ ఎల్.పి.ఎం. లో ఉన్న వాటి విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలని సూచించారు. కుటుంబంలో వాటికి భాగ పరిష్కారాలు చేసుకుంటే.. వారి పేర్ల మీద పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. 10లక్షల లోపు విలువ ఉన్న వాటికి 100రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. 10లక్షల రూపాయలకు పైగా ఉన్న భూములకు వెయ్యి రూపాయలు కడితే చాలన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించి.. పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో ఎంతో మంది రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. దీని వలన లేని భూ సమస్యల్ని సృష్టించారన్నారు. పైగా మీ భూములకు సంబంధించిన పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటో వేయించుకున్నారన్నారు. అసలు ఆయనకు ఆ హక్కు ఎవరిచ్చారన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే మీ భూములు కూడా ఉండేవి కావన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ కొత్తగా రాజముద్రతో పాసుపుస్తకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఇందులో డిజిటల్ వెరిఫికేషన్ కోసం ~= కోడ్‌లు ఇంటాయన్నారు. ఆధార్‌ను ఉపయోగించి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో భూమి వివరాలను తెలుసుకోవచ్చున్నారు. అయితే ఇంకా చాలా చోట్ల జాయింట్ ఎల్.పి.ఎం. లు ఉండటం వలన పాసుపుస్తకాలు రాలేదన్నారు.

ఇలాంటి భూముల విషయంలో పంతానికి పోవద్దన్నారు. కేవలం నాలుగైదు సెంట్లు మాత్రమే తేడా ఉంటుందని.. దాని కోసం కోర్టులకు వెళ్లి ఏళ్ల తరబడి సమస్యలు పెంచుకోవద్దన్నారు. అలాంటి వారికి పింఛన్, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు కూడా అందడం లేదన్నారు. పంచాయతీలో 917వరకు ఇలాంటివి ఉన్నాయని.. రైతులు పరస్పర అంగీకారంతో అధికారుల వద్దకు వస్తే పాసుపుస్తకాలు మంజూరు చేస్తారన్నారు. ఇలాంటి వివాదాలపై గ్రామ పెద్దలు, మండల నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. రైతులు అనవసరంగా పంతానికి పోయి నష్టపోవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నెట్టెం వెంకటేష్ ,సుధాకర్ నాయుడు, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఈథర్‌వింగ్ ఏరోస్పేస్ సీఈఓ కలెక్టర్ ఆనంద్‌తో భేటీఉన్నత స్థాయిలో కనేకల్ వాసి"పల్లె టు ప్లానెట్" కార్యక్రమం...

## సంస్థ విస్తరణపై చర్చ



కనేకల్, మేజర్ న్యూస్ : ఈథర్‌వింగ్ ఏరోస్పేస్ సంస్థ వ్యవస్థాపకులు సీఈఓ కనేకల్లోకి చెందిన మనేగర్ సర్మాస్ వలి శనివారం అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఈథర్‌వింగ్ ఏరోస్పేస్ కార్యకలాపాల విస్తరణతో పాటు పల్లె టు ప్లానెట్ గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం అమలుపై ఈ భేటీలో సమగ్రంగా చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విస్తార విద్యానిధి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నట్లు మనేగర్ సర్మాస్ వలి వివరించారు. సమావేశంలో అనంతపురం జిల్లాలో ఆధునిక సాంకేతికత ఆధారిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే విద్యార్థులు మరియు యువతకు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలపై చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక రంగాలతో అనుసంధానించడమే పల్లె టు ప్లానెట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని సర్మాస్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా, కనేకల్ మండలం, అనంతపురం జిల్లాకు చెందిన యువ పారిశ్రామికవేత్త అయిన మనేగర్ సర్మాస్ వాలి స్వస్థలంలో విద్యనభ్యసించి, సాంకేతిక రంగంలో సంస్థను స్థాపించి, తిరిగి తన జిల్లాలో విద్య మరియు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు జిల్లా యువతకు నూతన అవకాశాలు కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానం మరియు ఉపాధి సృష్టికి సంబంధించిన కార్యక్రమాలపై జిల్లా పరిపాలన సానుకూలంగా ఉందని సమావేశంలో పేర్కొనబడింది. విస్తార విద్యానిధి ట్రస్ట్ ద్వారా అమలవుతున్న "పల్లె టు ప్లానెట్" కార్యక్రమం గ్రామీణ యువతను సాంకేతిక రంగాలకు దగ్గర చేసే కీలక వేదికగా మారే అవకాశముందని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. ఈ భేటీ అనంతపురం జిల్లాను సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు పరిశ్రమల అనుసంధానానికి కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

## జిల్లా సమాచార హక్కు ఐక్యవేదిక,

# సమాచార హక్కు చట్టం కోఆర్డినేషన్ కమిటీలో ఇద్దరికి స్థానం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా సమాచార హక్కు ఐక్యవేదిక ద్వారా సమాచార హక్కు చట్టం కోఆర్డినేటర్ కమిటీలో ఇద్దరు స్థానం కల్పించినందుకు కలెక్టర్ ఓ ఆనంద్ కు రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లాలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సమాచార హక్కు చట్టం కోఆర్డినేటర్ కమిటీలో ఇద్దరిని కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. అందులో సీనియర్ నాయకులు సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి లాల్య నాయక్ (బెలుగుప్ప తాండ గ్రామం) మరియు అవినీతి వ్యతిరేక పోరాట కమిటీ మరియు సమాచార హక్కు చైతన్య వేదిక అధ్యక్షులు రాయల కొండయ్య ను ఏకగ్రీవంగా ప్రభుత్వం ఎన్నుకోవడం జరిగింది. సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా పరి రక్షించాలని, అందుకోసం సంరక్షకులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చట్టం అమలుకు పూర్తిగా ఉద్యోగస్తులకు, ఆర్టిఐ కార్యకర్తలకు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు పరిచే విధంగా ముందుకు పోవాలని కోరుకుంటూ ఇద్దరికీ సమాచార ఐక్యవేదిక రాష్ట్ర జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డాక్టర్ సామ్రాట్ కె బి మధు, జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ ఎం.సి బాలన్న, రాష్ట్ర కోశాధికారి రాజా మల్లికార్జున తదితరులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఇద్దరినీ నియమించడం జరిగింది. అందులో ఒకరు మోస్ట్ సీనియర్ నాయకులు సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి లాల్య నాయక్ మరియు అవినీతి వ్యతిరేక పోరాట కమిటీ మరియు సమాచార హక్కు చైతన్య వేదిక అధ్యక్షులు రాయల కొండయ్యని ఏకగ్రీవంగా ప్రభుత్వం ద్వారా ఎన్నుకోవడం జరిగింది. సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా పరిరక్షించాలని అందుకోసం సంరక్షకులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చట్టం అమలుకు పూర్తిగా ఇటు ఉద్యోగస్తులకు ఆర్ టి ఐ కార్యకర్తలకు అటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు పరిచే విధంగా ముందుకు పోవాలని కోరుకుంటూ ఇరువురికి సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర జిల్లా కమిటీ ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ (అండ్ నోటరీ) ఎంసీ బాలన్న, సీనియర్ నాయకులు డాక్టర్ సామ్రాట్ కెబి మధు, రాష్ట్ర కోశాధికారి రాజా మల్లిఖార్జున పాల్గొన్నారు.

## సీమ మీదుగా బెంగళూరు-బీదర్ మధ్య ప్రత్యేకరైళ్లు..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమలోని ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా ప్రయాణీకుల సౌకర్యార్థం బెంగళూరు-బీదర్-బెంగళూరు మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.బెంగళూరు నుండి బీదర్ వెళ్ళే నంబర్ 06539 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు బెంగళూరు నుంచి ప్రతి శుక్ర, ఆదివారాల్లో రాత్రి 09:15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30 గంటలకు బీదర్ చేరుకుంటుంది. ఈసర్వీసును ఫిబ్రవరి 27 వరకు ఈ మార్గంలో తిరుగుతుంది.తిరుగు ప్రయాణంలో బీదర్ నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 06540 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు బీదర్ నుండి ప్రతి శని,సోమవారాల్లో మధ్యాహ్నం 01:00 గంటకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 04:00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.ఈరైలు సర్వీసు ఫిబ్రవరి 28 వరకు ఈమార్గంలో తిరుగుతుంది.ఈరైలు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం,అనంతపురం,గుంతకల్లు, ఆదోని,మంత్రాలయం,రాయచూరు, క్రిష్ణా,యాద్గిర్, వాడి,షాహ్బద్,గుల్బర్గా,హొమ్నాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

## ఉమ్మడి జిల్లా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం : గుడిబండ జడ్పిటిసి బి ఎన్ భూతరాజు



గుడిబండ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. కానీ ప్రతిపక్ష లో ఉన్న వైయస్సార్సీపి జెడ్పిటిసిలు చర్చల్లో వాడి వేడి గా సాగింది సాధారణ సభలో గుడిబండ జడ్పిటిసి బి ఎన్ భూతరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాగా కొత్త పెన్షన్ దరఖాస్తు కు ఒక్క పెన్షన్ కూడా లేదు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు అని ఎంపీ పార్థసారథి ప్రశ్నింగా,ఎంపీ పార్థసారథి ప్రతిపక్షం లో ఉన్న వైయస్సార్సీపి జడ్పిటిసి లను తిప్పి కొట్టి సమాధానం చెప్పారు.

## వైస్ సర్పంచ్ రంగస్వామిని పరామర్శించిన బలిజ సంఘం నాయకులు



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల బుళ్ళ సముద్రం పంచాయితీ అయ్యవారిపల్లి వాసి వైస్ సర్పంచ్ రంగస్వామి గత నాలుగు రోజుల క్రితం ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడ్డారు.విషయం తెలుసుకున్న తెలుసుకున్న బలిజ సంఘం నాయకులు శనివారం రోజు అయ్యవారిపల్లి గ్రామం లోని రంగస్వామి స్వగృహం నందు రంగస్వామిని పరామర్శించి ద్విచక్ర వాహన ప్రమాదం గురించి ఆరోగ్యం విషయం గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం బలిజ సంఘం నాయకులు మేము నీకు అండగా ఉంటామని ధైర్యంగా ఉండలని భరోసా ఇచ్చారు ఈ పరామర్శలో బలిజ సంఘం నాయకులు బొజ్జప్ప,రామాకృష్ణ,గంగప్ప, తిమ్మరాజు,నరసప్ప, వెంకటేశప్ప, నంజుండప్ప,కాపు, రామాంజినేయులు, సుబ్బరాయప్ప,పూలతోట సోమ శేఖర్, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగి శ్రీనివాసులు, నారాయణప్ప,భార్గవ్, విజయ్ కుమార్,వెంకీ, మరియు బలిజ కులస్తుల నాయకులు తదితరులు పరామర్శించడం జరిగినది.

## యుటిఎఫ్ డైరీ క్యాలెండర్లు ఆవిష్కరణ



కుందుర్పి(మేజర్ న్యూస్) యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సరపు క్యాలెండర్ మరియు డైరీలను ఆవిష్కరించారు.స్థానిక ఎంఆర్సి భవనం వద్ద మండల యుటీఎఫ్ నాయకులు అనిల్, సాయి తేజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో కుందుర్పి మండల విద్యాశాఖ అధికారి-1,లక్ష్మీదేవి, మండల విద్యాశాఖ అధికారి-2 తిప్పేస్వామి,యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సుబ్బరాయుడు,ఓబులేసు ముఖ్యఅతిథిలుగా పాల్గొని వాటిని ఆవిష్కరించారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలిని, నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల కు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని,పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేకే ఐటీలో జాతీయ రోడ్డు

# భద్రతా మాసోత్సవం..

### విద్యార్థులతో అవగాహన కార్యక్రమం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం లో భాగంగా అనంతపురం జిల్లాలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే. సునీల్ కుమార్ మాట్లాడుతూ..జనవరి 1 నుండి జనవరి 30 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత అంశం కాదని, సమాజం మొత్తం బాధ్యతగా భావించాల్సిన అంశమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చిన్న వయస్సులోనే సరైన అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్‌లో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని సూచించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ నినాదంశిక్షణతో భద్రత.. సాంకేతికత ద్వారా పరివర్తన.. అని వివరించారు.దేశాన్ని జీరో ఫేటల్ యాక్సిడెంట్స్ జోన్‌గా(ప్రాణనష్టం లేని రోడ్డు ప్రమాదాల ప్రాంతంగా) మార్చాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు.రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించకూడదని,అలాగే మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని స్పష్టంగా హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి



గంటకు సగటున రెండు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిలో ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. 20242025 సంవత్సరంలో సుమారు 20,000 మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని, అందులో 8,500 మంది ఆంధ్రప్రదేశ్‌లోనే రోడ్డు ప్రమాదాల్లో మరణించారని గణాంకాలతో వివరించారు. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక కుటుంబం కన్నీళ్లు ఉంటాయని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కృత్రిమ మేధ ఆధారిత ట్రాఫిక్ మానిటరింగ్, స్మార్ట్ కెమెరాలు, స్పీడ్ డిటెక్షన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు.అలాగే ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో బాధితులను ఆసుపత్రికి చేర్చడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని స్పష్టం చేశారు.భారతదేశంలో అమలులో ఉన్న గుడ్ సమారిటన్ చట్టం ద్వారా ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.ఒక ప్రాణాన్ని కాపాడటం, వంద ప్రాణాలను రక్షించినంత గొప్ప పని అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పీవీకేకే ఐటి మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు తమ ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా రూపొందించిన కారును మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ జే. సునీల్ కుమార్ పరిశీలించారు.విద్యార్థులు సౌకర్యం తో పాటు భద్రతా ప్రమాణాలు ను సమన్వయం చేస్తూ ఈ కారును రూపకల్పన చేసిన విధానాన్ని మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం వివరించారు.ఈ సందర్భంగా జే. సునీల్ కుమార్ ఆ కారులో ప్రయాణం కూడా చేసి, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను, ఆలోచనా విధానాన్ని అభినందించారు.ఇలాంటి ప్రాజెక్టులు విద్యార్థుల్లో ఇన్నోవేషన్, ప్రాక్టికల్ నాలెడ్జ్, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి డా. బాల సుబ్రహ్మణ్యం,ప్రాంగణ నియామక అధికారి డా. భాను కిరణ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు రోడ్డు భద్రతపై ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించారు.

# రాయలసీమలోనే మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టాలి

### మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్
### ఐదు నుంచి పది లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ రాయలసీమ ప్రాంత అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థ పెట్టుబడులు అత్యంత కీలకమని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ స్పష్టం చేశారు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాయలసీమను నిర్లక్ష్యం చేయకుండా ఇక్కడే మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలని సూచించారు.ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ముందుండి గుజరాత్, ఉత్తరాది రాష్ట్రాలకు మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు మళ్లకుండా అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయలసీమకు పరిశ్రమలు వస్తేనే యువత వలసలు ఆగుతాయని, ఈ ప్రాంతం ఆర్థికంగా బలపడుతుందని చింతా మోహన్ అన్నారు.మైక్రోసాఫ్ట్ రాయలసీమలో పెట్టుబడులు పెడితే ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఐటీ, అనుబంధ రంగాల్లో స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో అవసరమైన భూములు, మౌలిక సదుపాయాలు ఉన్నాయని, ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వస్తే పెట్టుబడిదారులు తప్పకుండా ఆకర్షితులవుతారని ఆయన అభిప్రాయపడ్డారు.రాయలసీమను కేవలం రాజకీయ హామీలకే పరిమితం చేయకుండా, పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని చింతా మోహన్ స్పష్టం చేశారు. మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల రాకతో రాయలసీమ భవిష్యత్ రూపురేఖలు మారతాయని ఆయన తెలిపారు.

## బీసీ హాస్టల్లో సావిత్రిబాయి పూలే

# 195వ జయంతి వేడుకలు




పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడిగెనహళ్లి బీసీ హాస్టల్లో శనివారం బీసీ హాస్టల్ వార్డెన్ చిన్నయ్య సమక్షంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి 195వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్రావు భారత్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు నాగరాజు ఏఐడీఎస్ఓ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గిరీష్ హిందూపురం పట్టణ అధ్యక్షులు పావని పాల్గొన్నారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత దశాబ్దాల కాలంలో భారతదేశంలో అట్టడుగు,అణగారిన వర్గాల వారు మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టుకొని జీవిస్తున్నటువంటి రాక్షస సమాజంలో 1831 సంవత్సరంలో మహారాష్ట్రలోని,సితార జిల్లా, కండాల తాలూకాలోని ఒక మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి దేశంలో బడుగు,బలహీన వర్గాల వారు విద్యకు దూరమైతున్నటువంటి పరిస్థితుల్లో పెత్తందారులకు,భూస్వాములకు,అగ్రవర్ణాలకు ఎదిరించి దేశంలో ఎస్సీ ఎస్టీ,బలహీన వర్గాలకు మరియు ముఖ్యంగా మహిళలకు విద్య అవసరమని విద్యతోనే బలహీన వర్గాల వారికి సముచిత న్యాయం కలుగుతుందని భావించి అందరూ చదువుకోవాలనే భావనతో ముందుకు వచ్చి విద్యను నేర్పించిన గొప్ప మహానుభావురాలు అని అదే విధంగా మహిళలు వంటగదికే పరిమితం అవుతున్నటువంటి సందర్భాలలో మహిళలు కూడా చదువుకోవాలని అదేవిధంగా సామాజికంగా,ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని పోరాటం చేసిన యుగపురుషురాలు సావిత్రిబాయి పూలే అని ఈ దేశంలో అటువంటి గొప్ప యుగపురుషురాలు చరిత్రను సమాజానికి నేర్పించేలా ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే గారి చరిత్ర పాఠ్యపుస్తకాలలో లిఖించి ఆమె చరిత్రను భావితరాల భవిష్యత్తుకు తెలియజేయాలని అందుకు ప్రభుత్వాలు కొనియాడాలని నాయకులు డిమాండ్ చేశారు.

## నోబెల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం నోబెల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీ దేవరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఏపీటీ దేవరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. ము ఖ్యంగా మధ్యంతర భృతిని కనీసం 30 శాతం వరకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అదే విధంగా హై స్కూల్ ప్లస్ అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్టా డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏడి మునీర్ భాషా, డీసీఈబీ సెక్రెటరీ గంధం శ్రీనివాసులు ఆఫీస్ సూపరిండెంట్ ఆదినారాయణ ఆత్మకూర్ ఎంఈఓ కె. నరసింహారెడ్డి డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రాథమిక పాఠశాలలో అమలు అవుతున్న ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్ విజయవంతం చేయాలని డీఈవో తెలియజేశారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి గోపాల్ రెడ్డి, కె వెంకటరత్నం ఆర్థిక కార్యదర్శి బిఏ శంకర్ మూర్తి జిల్లా ఉపాధ్యక్షుడు కెవీ ప్రభాకర్ రెడ్డి ఆప్టా సభ్యులు కె నారాయణ, సూర్యనారాయణ, చల్లా శివానంద, శ్రీనివాసులు, సత్యమయ్య, పార్నపల్లి శ్రీనివాసులు, మస్తాన్ వలీ ,నరేష్, నాగేంద్ర, మునీంద్ర ,సుంకన్న, కుళ్ళాయప్ప కోటేశ్వరరాజు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనారాయణ మహాయగం

### భక్తులతో కిటకిటలాడిన నరసింహస్వామి ఆలయం





**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్పి లో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో లక్ష్మీనారాయణ మహాయాగం కన్నుల పండువగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభమైన ప్రత్యేక పూజల్లో భాగంగా లక్ష్మీనారాయణ మహాయుగం లాంటి పలు హోమా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేదపండితులు కార్తీక్ శాస్త్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో అనేకమంది భక్తులు ఆలయానికి క్యూ కట్టడంతో నరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది అందమైన పూలతో స్వామి వారి మూలవిరాట్ను అందంగా అలంకరించారు. వందలాది మంది భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు27

## గుడిబండ టీటీడీ దేవస్థానం ముందు ఎలుగుబంట్ల సంచారం



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం లోని వాల్మీకి విగ్రహం చోట మధ్యరాత్రి సమయంలో రెండు ఎలుగుబండ్లు వాల్మీకి విగ్రహం లోపలి కి చొరబడ్డాయి చూసి భయాందోళన కు గురి అయ్యారు ఇక్కడ చుట్టు పక్కల ఉన్న స్థానికులు కొండల్లో నుంచి రాత్రి సమయంలో ఆహారం కోసం తిరుగుతూ విగ్రహం లోపలికి పండ్లు కోసం వచ్చి ఉంటాయని స్థానికులు చెప్పడమైనది, ఆ రెండు ఎలుగుబండ్లు తిరిగి రోడ్డు దాటి వంకల్లో చొరబడి వెళ్లిపోయాయి.

## విద్యార్థులకు రహదారి భద్రత వారోత్సవాలపై అవగాహన



**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్లలో ఉన్నకెవి గోవింద్ రెడ్డి పురపాలక సంఘం పాఠశాల లో శనివారం రహదారి భద్రత వారోత్సవాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ పిల్లలందరూ తగు సూచనలు పాటిస్తూ రహదారి మీద జాగ్రత్తగా మెలగాలని ప్రమాదాల బారిన పడకూడదని సూచించారు. కదిరి ఆర్టీవో శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులని మీరు ఇప్పటి నుండే జాగ్రత్తలు పాటిస్తూ మీ ద్వారా మీ తల్లిదండ్రులకు మీ మిత్రులకు మీరు తెలుసుకున్న సూచనలను జాగ్రత్తగా తెలియజేస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. మోటార్ వాహన తనిఖీ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ గుడ్ సమరిటన్ అంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు నాకెం దుకు అని అనుకోకుండా తన వంతు బాధ్యతగా 108 కానీ ఇతర ఏదైనా రవాణా వెహికల్స్ ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్పిస్తే వారికి ప్రాణాపాయం లేకుండా ట్రీట్మెంట్ అందుతుంది కాబట్టి వారిని మనము కాపాడిన వారు అవుతాము. అటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తగిన బహుమతులు అందజేస్తుంది. అసిస్టెంట్ ఎం వి ఇన్స్పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ రహదారి మీద వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా నడపాలని ప్రమాదం లో ఎవరు క్షతగాత్రులు కాకుండా చూడాలని తెలియజేశారు. మీరు విద్యార్థి దశలోనే మీరు తెలుసుకున్న సమాచారాన్ని ఇతరులకు తెలియజేస్తూ ప్రమాద రహిత ప్రదేశంగా చేయాలని తెలియజేశారు. అలాగే సమావేశంలో రహదారి భద్రత పైన వివరంగా మాట్లాడిన ఇద్దరు విద్యార్థులకు కదిరి ఆర్టీవో ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రంగప్పను పరామర్శించిన వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు రంగప్ప గత కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స తీసుకుంటున్నారు.. ఈ విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప శనివారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని రంగప్పను పరామర్శించారు. అనంతరం వైద్యులతో ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి,లక్ష్మీనారాయణ,ఛీపులేటి మాజీ డీలర్ చౌడప్ప, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వాస్తు సలహాలకు విశేష స్పందన

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో శనివారం నిర్వహించిన ఉచిత వాస్తూ సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ తేదీన శ్రీ భూమానంద ఆశ్రమంలో వివిధ వాస్తు సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ఉచిత వాస్తు సలహాలను అందిస్తామన్నారు. అందులో భాగంగా శనివారం ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి, తాము ఎదుర్కొంటున్న వాస్తు సమస్యలను నివృత్తం చేసుకుని వెళ్లారన్నారు. అదేవిధంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ధనుంజయ స్వామి తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్వామీజీ శిష్య బృందం, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గుడిబండ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుక



**గుడిబండ మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీ బాలికల కళాశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కళాశాలలో ప్రిన్సిపాల్ మంజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి . ఆమె సావిత్రిబాయి జీవిత విశేషాలు, మహిళా విద్యాభివృద్ధి, సేవా భావం ,ఆమె చేసిన కృషి ని ఉపాధ్యాయు లు విద్యార్థు కు తెలియజేశారు.

## బుక్కచెర్లలో నాలుగో విడత రీ సర్వే ప్రారంభం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుక్కచెర్ల గ్రామంలో నాలుగో విడత రి సర్వే కార్యక్రమం జరుగుతోందని రైతులు సహకరించాలని శనివారం రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రామాంజనేయులు విఆర్ఓసాయి , విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ వేదాచలంను ఘనంగా సన్మానించిన బలిజ సంఘం నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని కంసల వీధిలో నివసిస్తున్న ఉపాధ్యాయులు వేదాచలం రేకులకుంట పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ 31/12/2025 తేదీన రేకులకుంట గ్రామంలో ఉన్న పాఠశాలలో రిటైర్మెంట్ అవ్వడం జరిగింది. అందులో భాగంగా శనివారం స్థానిక పట్టణంలోని ఉపాధ్యాయులు వేదాచలం నివాసం వద్ద బలిజ సంఘం నాయకులు నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు బొజ్జప్ప, రామకృష్ణప్ప, గంగప్ప, తిమ్మరాజు, నరసప్ప, కామాటం వెంకటేశప్ప, కామాటం నంజుండప్ప,కాపు, రామాంజినేయులు, సుబ్బరాయప్ప,పూలతోట సోమ శేఖర్, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగి శ్రీనివాసులు, నారాయణప్ప, భార్గవ్, విజయ్ కుమార్, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుందుర్పమ్మ గిరిప్రదక్షిణ

### ప్రదక్షణలో పోటెత్తిన జనం



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్తిలో శనివారం చేపట్టిన కుందుర్పమ్మ గిరి ప్రదక్షణ కార్యక్రమం కన్నుల పండుగ విజయవంతమైంది. గ్రామ ప్రజలు కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పిలువబడే గ్రామ దేవత కుందుర్పమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభమైన గిరి ప్రదక్షణ దుర్గాదేవి,పాతప్ప దేవాలయం కోటఆంజనేయ, కోదండరామాలయం,కాలభైరవ,నీలకంఠేశ్వరలయం,కాలమ్మ దేవాలయం నుండి లక్ష్మివెంకటేశ్వరలయం, బొమ్మలనాయుడిలయం మీదుగా కుందుర్పమ్మ కొండ గిరిశిఖరం వెనుక భాగాన ఉన్న వినాయకలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నేరుగా తెప్పలమ్మ గిరిశిఖరానికి ఆగ్నేయంలో ఉన్న అడవిపాతప్ప దేవాలయం అక్కమ్మ దేవతల కోనేరు నేరుగా శ్రీవీరభద్ర స్వామి ఆలయం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి యధావిధిగా కుందుర్పమ్మ దేవత ఆలయంవద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం పాల్గొన్నారు. ఆలయధర్మకర్త, గ్రామసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల సమావేశం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: గాండ్లపెంట పంచాయతీ, వేపరాల పంచాయతీల్లో గ్రామ కమిటీ సమావేశాన్ని శనివారం మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీకి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ, పంచాయతీ సమస్య లపై స్థానిక నాయకుల అభిప్రాయాలకు అనుగుణంగా చర్చించడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్ ను పంచాయతీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ నరసారెడ్డి, మండల జనరల్ సెక్రటరీ ఆసిఫ్, డీలర్ బాబు, అక్రమ్ భాష, దొనకొండ ఆనంద్, సికిందర్, పవన్ కుమార్, శ్వేతారెడ్డి, ఆదిరెడ్డి,వెంకటేష్ నాయక్,వెంకటరెడ్డి, గంగిశెట్టి, నాగరాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశనగను పంపిణీ చేసిన అధికారులు, నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రైతులు రబీలో వేరుశనగ పంటసాగు చేయడం కోసం ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో విత్తన కాయలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. శనివారం రైతు సేవాకేంద్రంలో రైతులకు నాయకుల తో కలిసి విత్తనకాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం 40శాతం సబ్సిడీతో వేరుశనగ కాయలను పంపిణీ చేయడం జరుగుతుందని, తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహాయ సహకారం అందిస్తుం దని వివరించారు.రబీలో వేరుశనగ కాయలు సాగు చేసే రైతులు రైతు సేవ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకున్నవారు నగదు చెల్లించి మూడు బస్తాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి వెంకటరంగాచారి, ఎంపీఈవోలు,రాధమ్మ, నారాయణ స్వామి, తెలుగుదేశం నాయకులు, సి రాజారెడ్డి, కే.శ్రీనాథ్, ఈశ్వరయ్య, శ్రీనాథ్ ,కే.నరసింహులు, రవీంద్రగుప్త, శ్రీనివాసులు తదితరులున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె



నల్లమాడ, మేజర్ న్యూస్ :బుక్కపట్నం మండల పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వలస కూలీలు టెంపో వాహనంలో వెళ్తూ ప్రమాదానికి గుర్రై గాయపడి చికిత్స పొందుతూ అనంతపురం ఆసుపత్రిలో మృతిచెందిన కళావతి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి, భర్త వెంకటరామిరెడ్డికి ఆర్థిక సాయం అందజేశారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమె భౌతికయా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. తీవ్ర విషాదంలో ఉన్నఆమె భర్త వెంకట్రామిరెడ్డి, కుమారుడు రమణారెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారిని ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకర్, టిడిపి నాయకులు వంకరకుంట సూర్యనారా యణరెడ్డి, సలాంఖాన్ తదితరులు మాజీ మంత్రి వెంట ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయం యందు శనివారణ సందర్భంగా ఉదయం నుండి ఆలయశుద్ధి, అలంకరణ, అభిషేకాలు, అర్చనలు.ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప,దీప నైవేద్యాలు సమర్పించి భక్తాదులకు స్వామివారి దర్శన బాగ్యం కల్పించి ఆపై తీర్థ ప్రసాదలు అందించారు. అలాగే మండల కేంద్రంలోని గీతామందిరంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# వైసిపీని వీడి తెదేపాలో చేరికలు

– పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర,మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం హల్కూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కరియప్ప, లింగప్ప కదిరప్ప, సురేష్, వీరితోపాటు 20 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో కి చేరారు. స్థానిక పట్టణం లోని బాలాజీ నగర్ లోఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం పార్టీలోకి చేరిన నాయకులకు గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలిచే విధంగా అందరూ సమన్వయం చేసుకొని కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరామన్నారు. త్వరలోనే అమరాపురం మండలానికి సాగునీరు అందిస్తున్నారని గతంలో ఏ ప్రభుత్వము ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అందువల్ల తెలుగుదేశం పార్టీలో ఉంటే గుర్తింపు వస్తుందని ఇన్ని రోజులు వైసిపి పార్టీలో పనిచేసిన జగన్మోహన్ రెడ్డి స్థానిక వైసీపీ నాయకులు గుర్తించలేకపోయారన్నారు. మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో బలమైన నాయకత్వం ఉండడంవల్ల వారితో కలిసి పనిచేయాలని సదుద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ రాజు, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుతి,ప్రకాష్, శ్రీనివాస్, నాగరాజు , నాగరాజు,రఘు, ఓంకార్ ,వివేక్ ,నాయక్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమలాపురంలో మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

– ప్రారంభించిన ఎంపీటీసీ మొండి మల్లికార్జున



డి హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురం లో మెగా క్రికెట్ టోర్నమెంట్ శనివారం అట్టహాసంగా ప్రారంభించారు..ఈ టోర్నమెంటును ముఖ్యఅతిథిలుగా తెదేపా నాయకుడు ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించారు... ఈ టోర్నీలో మొత్తం 46 జట్లు తలపడుతున్నట్లు, సంక్రాంతి వరకు ఈ టోర్నమెంట్ జరుగుతున్నట్లు తెలిపారు. టోర్నీలో విజేతగా నిలిచిన క్రికెట్ జట్టుకు 50వేల రూపాయలు, రెండో విజేతకు 25 వేల రూపాయలు, మూడో విజేతకు 15000 రూపాయలు నగదు అందించునున్నట్లు గ్రామస్తులు తెలిపారు.. కార్యక్రమంలో తెదేపా నాయకులు కురుబ శంకర్, గుద్దెం బసవరాజ్, మాజీ ఎంపీటీసీ భీమ్ లింగ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మధుడి, ఇరిగేపల్లి గ్రామాల్లోని చింతతోపు వేలంపాట



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మధుడి గ్రామ పంచాయతీలోని 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చింత చెట్ల ఫలసాయానికి 6వ తేదీ మంగళవారం మధు డి గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట మధ్యలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈ ఓ ఆర్ డి పద్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ మహేష్ మరియు గ్రామ సర్పంచ్ శివకుమార్ లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందుగా 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందని వారు తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ మొత్తం 5000 రూపాయలను వాపస్ ఇవ్వబడదన్నారు. మిగతా వారికి వెనక్కి ఇవ్వబడునని తెలిపారు. వేలం పాట పాడు వారందరూ తమ ఆధార్ కార్డులను తమ వెంట తీసుకొని రావాల్సిందిగా గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ తెలిపారు. అదేవిధంగా ఇరిగేపల్లి గ్రామపంచాయతీలోని చింత చెట్ల పలాసా యానికి 8వ తేదీ గురువారం ఇరిగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని ఈఓఆర్డీ పద్మ గ్రామపంచాయతీ సెక్రటరీ మహేష్, మరియు గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజులు తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారు వేలం పాట పాడిన రోజే పాట పాడిన మొత్తం డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు.

## మా భూమిని... మేము సాగు చేయకుండా అడ్డుకుంటున్నారు

– మాపై దౌర్జన్యం చేస్తున్న అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కందుకూరు గ్రామానికి చెందిన బాధితుల ఆవేదన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సర్వ హక్కులు కలిగిన మా భూమిలోకి.. మమ్మల్ని వెళ్లనివ్వకుండా.. అడ్డుకుంటూ దౌర్జన్యం చేస్తున్న అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలని అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన హరిజన మాల మురలి, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అతను తన కుటుంబ సభ్యులతో తమకు జరిగిన అన్యాయాన్ని విలేకరులతో వాపోయారు. మాల మురళి మాట్లాడుతూ కందుకూరు గ్రామ పొలం సర్వేనెంబర్ 389/2 లో 5.12 ఎకరాలు 1990 లో మా తాత హరిజన ముత్యాలప్ప పేరిట డి పట్టా ఇచ్చారని, అతని మనవడు అయిన నాకు 2014 లో పట్టాదారు పాసుబుక్ రెవెన్యూ అధికారులు మంజూరు చేశారని తెలిపారు. ఈ పొలం సంబంధించి ఆన్లైన్ వన్ బి, అడంగల్, ప్రభుత్వ రికార్డు పరంగా మాకు సర్వ హక్కులు ఉన్నాయని,కందుకూరు బ్యాంకులో క్రాప్ లోన్ ఉందని తెలిపారు. అన్ని హక్కులు కలిగిన కూడా భూమి పక్కన ఉన్న ఆర్. శివప్రసాద్ రెడ్డి భూమి అక్రమంగా సాగు చేసుకుంటూ మమల్ని భూమిలోకి రానీయకుండా అడ్డుపడుతున్నారనీ, ఈ క్రమంలోనే శనివారం కూడా మా పొలంలోకి వెళితే.. అడ్డుకొని దౌర్జన్యం చేస్తున్నారని మురళి వాపోయారు. నాకు, నా తమ్ముడికి ఈ భూమి తప్ప మరి ఏ ఆధారం లేదని, ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి మా భూమి మాకు అప్పగించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

## పోలీసులకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి

– సిఐను దూషించిన తన అనుచరుడికి ఎమ్మెల్సీ మద్దతిస్తారా?

– దురుసుగా వ్యవహరించిన టిడిపి నాయకులు పై కేసు నమోదు చేయాలి

– వైఎస్ఆర్ సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని జడ్పీ సర్వసభ్య సమావేశంకు భద్రత విధులకు హాజరైన సిఐ శ్రీకాంత్ యాదవ్, పోలీసులపై దౌర్జన్యంగా, దురుసుగా వ్యవహరించిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి అనుచరుడు మైసూరా రెడ్డి పై వెంటనే కేసు నమోదు చేయాలని, లేకపోతే రాష్ట్రంలో పోలీసులకే గౌరవం , రక్షణ లేని వ్యవస్థగా మారే ప్రమాదం ఉందని వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్ర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పట్ట పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎదుట ఆయన వర్గీయులు దుర్భాషలాడితే ఆయన వారికి వత్తాసు పలుకుతూ పోలీసులని ఆగండి అంటూ మాట్లాడటం ఏమిటని పోలీసుల మీద రౌడీయిజంగా మాట్లాడడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. పట్టభద్రుల పట్ల చట్టసభల్లో ఉంటూ క్రమశిక్షణగా ఉండాల్సిన ఎమ్మెల్సీ ఇలాంటి వారికి అండగా ఉండడం రౌడీలు, బ్లాక్ మెయిల్ ఎమ్మెల్సీగా బయట భూమిరెడ్డి పేరు పొందుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తీరును మార్చుకోని పోలీసులపై దౌర్జన్యంగా దుర్భాషలాడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, పోలీసులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండలంలో రేషన్ దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు



గుడిబండ మేజర్ న్యూస్:- మండలంలోని శంకరగల్లు కొంకల్లు కె.ఎన్.పల్లి గ్రామల లోని ప్రభుత్వ రేషన్ దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరగల్లు కె.ఎన్.పల్లి గ్రామాలలోని రేషన్ దుకాణా లలో డీలర్లు అవకాతవక లకు పాల్పడినట్లు నిర్ధారిస్తూ రేషన్ షాపులను సీజ్ చేశారు. ఈ క్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ నవీన్ మాట్లాడుతూ విజిలెన్స్ ఎస్సై నరేంద్ర రెండు గ్రామల రేషన్ దుకాణాలలో తనిఖీ నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న నిరుపేదలకు అందిస్తున్న నిత్యవసర సరుకులలో భాగంగా కె.ఎన్.పల్లి గ్రామం 9 వ షాపు దుకాణంలో,బియ్యం119 కేజీలు,జొన్నలు 13 కేజీలు, గోధుమపిండి 32 కేజీల, శంకరగల్లు 16 దుకాణ నెంబర్ లో,జొన్నలు మూడు కేజీలు, నిల్వ ఉన్న సరుకులు తేడా ఉండడంతో తాత్కాలికంగా రేషన్ దుకాణాలను సీజ్ చేసి నివేదికను ఉన్నత అధికారులకు పంపించామని తెలియజేశారు.

## సహచరి నీ మృతికి సంతాపం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని బోయ కీర్తి శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. క్రిష్టిపాడు గ్రామానికి చెందిన బోయ రఘురాములు మరియు కాంతా దంపతుల కుమార్తె యాడికి మండలం వేములపాడు వద్దగల కేజీబీవీ స్కూల్ నందు 9వ తరగతి చదువుతోంది గత 40 రోజులుగా తీవ్ర అనారోగ్యంగా ఉండటంతో తల్లిదండ్రులు కీర్తిని వైద్యం చేయించేవారు శనివారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందింది మృతి చెందిన విషయం తెలిసి తోటి విద్యార్థినులు పలువురు వచ్చి కీర్తి కి నివాళులర్పించి కంటతడి పెట్టారు.



## అన్నదాన సేవాట్రస్ట్‌కు పదివేల రూపాయలు విరాళం



లేపాక్షి మేజర్ న్యూస్ మండల కేంద్రమైన లేపాక్షిలో ఏర్పాటుచేసిన శ్రీ వీరభద్ర అన్నదాన సేవా ట్రస్ట్ కు లేపాక్షి ఎలక్ట్రికల్ అధికారులు పదివేల రూపాయలను ట్రస్టు సభ్యులకు అందించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వంతు సహాయంగా ఈ నగదును అందించామని ఎలక్ట్రికల్ ఏఈ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు , సుదూర ప్రాంతాల నుంచి లేపాక్షి దేవాలయానికి భక్తాదులు విచ్చేస్తున్నారని ఈ విషయమై మండల ఎలక్ట్రికల్ అధికారులు ఆధ్వర్యంలో ఈ నగదును అందించామన్నారు , ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్మెన్లు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రామ్ నగర్‌లో బ్లేడ్ దాడి కలకలం

## నిందితుడు పవన్ కుమార్ అరెస్ట్

### 14 రోజుల రిమాండ్



అనంతపురం. క్రైమ్ మేజర్ న్యూస్: డిసెంబర్ 28వ తేదీన అనంతపురం నగరంలోని రామ్ నగర్ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి గుడి వద్ద చోటుచేసుకున్న బ్లేడ్ దాడి ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపింది. కళ్యాణ్ చక్రవర్తి అనే వ్యక్తిపై పవన్ కుమార్ అనే యువకుడు బ్లేడుతో అతి దారుణంగా గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్ర అపస్మారక స్థితికి చేరుకున్న కళ్యాణ్ చక్రవర్తిని అక్కడున్న స్థానికులు వెంటనే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ జగదీష్, ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలతో కేసును ఛేదించిన పోలీసులు నిన్నటి దినం నిందితుడు పవన్ కుమార్‌ను అతడి ఇంటి వద్ద రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్‌ను విధించారు. ఈ కేసును అత్యంత సమర్థవంతంగా ఛేదించిన నాలుగో పట్టణ పోలీస్ సిబ్బందిని జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని అధికారులు స్పష్టం చేశారు.

### కర్నూలులో యంగ్ కమ్యూనిస్టుల సభను

## జయప్రదం చేద్దాం: ఏఐవైఎఫ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 5న కర్నూలు నగరంలోని సిఆర్ భవన్ లో నిర్వహించే యంగ్ కమ్యూనిస్టుల సభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని స్థానిక నీలం రాజశేఖరరెడ్డి భవనంలో కరపత్రాలను ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయిస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో పెరుగుతోన్న నిరుద్యోగం, విద్యా‌ఆరోగ్య రంగాల వాణిజ్యీకరణ, రైతుకార్మికులపై జరుగుతున్న దాడులు, ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షల నేపథ్యంలో యువజన ఉద్యమాల అవసరం మరింత పెరిగిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శతాబ్ద కాలంగా సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికత, రైతుకూలీల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించిందని, ఆ పోరాట సంప్రదాయాన్ని యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కర్నూలులో జరిగే యంగ్ కమ్యూనిస్టుల సభలో పెద్ద సంఖ్యలో విద్యార్థియువజనులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయం పరచాలని వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుల్లాయి స్వామి, దనుజయ, నగర అధ్యక్షకార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్, సహాయక కార్యదర్శులు సురేంద్ర, ఉదయ్, రియాజ్, తేజ, నాసిర్, ఏరి స్వామి, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చదువుల తల్లి

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: - స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో శనివారం దళిత సంఘాల ఆధ్వర్యం లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు ఆమె చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్ , జై భీమ్రావు భారత్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు నాగరాజు ,ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ గత దశాబ్దాల కాలంలో భారతదేశంలో అట్టడుగు,అణగారిన వర్గాల వారు మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టుకొని జీవిస్తున్నటువంటి రాక్షస సమాజంలో 1831 సంవత్సరంలో మహారాష్ట్రలోని,సితార జిల్లా, కాండాల తాలూకాలోని ఒక మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి దేశంలో బడుగు,బలహీన వర్గాల వారు విద్యకు దూరమైతున్నటువంటి పరిస్థితుల్లో పెత్తందారులకు,భూస్వాములకు,అగ్రవర్ణాలకు ఎదిరించి దేశంలో ఎస్సీ ఎస్టీ,బలహీన వర్గాలకు , ముఖ్యంగా మహిళలకు విద్య అవసరమని విద్యతోనే బలహీన వర్గాల వారికి సముచిత న్యాయం కలుగుతుందని భావించి అందరూ చదువుకోవాలనే భావనతో ముందుకు వచ్చి విద్యను నేర్పించిన గొప్ప మహానుభావురాలు అని అదే విధంగా మహిళలు వంటగదికే పరిమితం అవుతున్నటువంటి సందర్భాలలో మహిళలు కూడా చదువుకోవాలని అదేవిధంగా సామాజికంగా,ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని పోరాటం చేసిన యుగ పురుషురాలు సావిత్రిబాయి పూలే అని ఈ దేశంలో అటువంటి గొప్ప యుగపురుషురాలు చరిత్రను సమాజానికి నేర్పించేలా ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చరిత్ర పాఠ్యపుస్తకాలలో లిఖించి ఆమె చరిత్రను భావితరాల భవిష్యత్తుకు తెలియజేయాలని అందుకు ప్రభుత్వాలు కొనియాడాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, చల్లపల్లి ఈశ్వర్, నరసింహామూర్తి, కొట్టిపి తిప్పన్న, కుమార్, సోము, గణపతి పల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రక్షణ చట్టం చారిత్రాత్మకం..

### టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమర్ యాదవ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ బీసీలపై సామాజిక బహిష్కరణ,దుషణలు,దాడులు, వేధింపులు ఇతర అఘాత్యాలను నియంత్రించేందుకు బీసీలు రక్షణ చట్టం తేవడం దేశ చరిత్రలోనే అతిపెద్ద చారిత్రాత్మకమని టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమర్ యాదవ్ అన్నారు. తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు అశ్వర్థ తో కలిసి అమర్ యాదవ్ మాట్లాడుతూ..కొందరు అగ్రవర్ణాల రాజకీయ నాయకులు గ్రామాలలో ఉండే బీసీలు ఎదుగుదల ఓర్వలేక అనవసరంగా దాడులు చేసేవారని తెలిపారు. ప్రభుత్వ అధికారులను అయితే వాళ్ల శాఖల్లో పని చేయకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడి, మా ప్రభుత్వాలు వస్తే మీ అంతు చూస్తాం మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని బీసీ అధికారులను వేధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సందర్భాలలో బీసీ రక్షణ చట్టం తేవడం సీఎం చంద్రబాబు నాయుడు కి బీసీ ప్రజలందరూ రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. బీసీ రక్షణ చట్టాన్ని శాసనమండలి, శాసనసభ్యులు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిల్లుకు మద్దతు తెలిపి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదముద్ర పడేలా ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో విజయ్, రాజేష్, పార్థసారథి లు పాల్గొన్నారు.

## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు




హిందూపురం మేజర్ న్యూస్: - పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఐటీఐ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి మూడవ తేదీన మహారాష్ట్రలో జన్మించింది. ఈమెకు 9 సంవత్సరాల వయసులోనే జ్యోతిరావు పూలే తో వివాహం జరిగింది. జ్యోతిరావు పూలే ఆమెకు చదువు నేర్పించారు. ఆమె దేశంలోనే మొట్టమొదట చదువు నేర్చుకున్న మహిళగా నిలిచింది. భర్తతో కలిసి సావిత్రిబాయి పూలే మొట్టమొదటిగా 1848లో పూణే లో బాలికల పాఠశాలను ప్రారంభించింది. దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు ఎదిగి అనేక మంది స్త్రీలకు చదువు నేర్పింది .దానితో పాటు సామాజిక సమస్యల గురించి చైతన్య పరచడానికి 1852 లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. దానితోపాటు స్త్రీలకు సమాన హక్కులు పైన చైతన్యపరిచారు .ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని దేశంలో ప్రతి ఒక్కరి చదువు కోసం పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, గోపీచంద్ ,నరేష్, విష్ణు, అరవింద్, సురేష్ ,ఉదయ్, సాయి పాల్గొన్నారు.

# ఎస్ టి యు డైరీ, జి ఒ ల పుస్తకం, జంత్రీ, స్టిక్కర్ క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎం ఎల్ సి శ్రీ భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎస్ టి యు డైరీ, జి ఒ ల పుస్తకం, జంత్రీ, స్టిక్కర్ క్యాలండర్ లను పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎం ఎల్ సి భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి, వెంకటశివుడు యాదవ్, చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ సి దృష్టికి కె జి బి వి స్టాఫ్ కు మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేసేందుకు తమవంతు కృషి చేయాలని కోరారు. పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో నిర్ణీత సమయంలో రౌండ్ టెస్ట్ ఫలితాలు ఆన్ లైన్ లో పొందుపరచలేదని 46 గురు ప్రధానోపాధ్యాయులకు నోటీస్ లు పంపుతున్నారని పేపర్లు లో రావడం జరిగినదని మెమోలు రాకుండా చూడాలని కోరారు. ఫలితాలు పొందుపరిచేందుకు ఒక రోజు అదనపు సమయం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా విద్యారంగంలో జరిగే వివిధ అంశాలపై మాట్లాడారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ అధ్యక్షతన విభాగ సమన్వయకర్త డాక్టర్ బృందా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుతులను పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ జెస్సి పాల్గొని మాట్లాడారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో న్యాయ అక్షరాస్యత ద్వారా మహిళా సాధికారత నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అడ్వకేట్ భాగ్య 18 నుండి 25 సంవత్సరాల అమ్మాయిలకు అవసరమైన హక్కులను ఉదాహరణలతో వివరించారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎస్ఐ



బుక్కపట్నం మేజర్ న్యూస్ బుక్కపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆవరణంలోనీ బిసి హాస్టల్ విద్యార్థులకు శనివారం బుక్కపట్నం ఎస్సై నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పంపిన దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు చలికాలం కావడంతో దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణరెడ్డి మరియు ఆదర్శ విద్యాసంస్థల అధినేత పెద్దరాసు సుబ్రహ్మణ్యం హాస్టల్ వార్డెన్ సులోచన మరియు కానిస్టేబుల్ రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకులను పరామర్శించిన బహుజన రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీ మహర్షి వాల్మీకి సేవా రాష్ట్ర అధ్యక్షులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఎల్లనూరు మండల కేంద్రంలో వైసిపి,టిడిపి ఇరువర్గాలు నూతన సంవత్సర వేడుకల్లో ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో గాయపడ్డ టీడీపీ నాయకులు అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా బహుజన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చల్లహరి, శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య పరామర్శించారు. భయపడవద్దని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, బోడాయిపల్లి ఆది, గంగరాజు, నారాయణరెడ్డి, నీలకంఠారెడ్డి,సాయికుమార్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీలు ప్రారంభం..





**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీల మొదటి రోజు విజేతలు ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి అనంతపురం లో శ్రీకృష్ణదేవరాయ అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సెక్రెటరీ డాక్టర్ జెస్సి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సహదేవులు నేతృత్వంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో 16 కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషుల విభాగములో 100 మీటర్స్ విజేతలు జి మధు, నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ తాడిపత్రి, పి అన్వర్ ఎస్ఎస్బిఎన్ అనంతపూర్, ఎస్. రవీంద్ర, ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, 400 మీటర్స్, వంశీ కుమార్ ఎస్కే యూనివర్సిటీ, కే భరత్ కుమార్ రెడ్డి, నలంద డిగ్రీ కాలేజ్ అనంతపురం ,పి సురేష్ ఎస్ కే పి డిగ్రీ కాలేజ్ గుంతకల్ ప్రథమ ద్వితీయ స్థానాలు, 800 మీటర్లలో హెచ్ మల్లికార్జున, ఎస్ కె పి డిగ్రీ కాలేజ్ గుంతకల్, సి నవీన్ కుమార్ ఎస్కే యూనివర్సిటీ కళాశాల ప్రథమ స్థానాలు పొందారు. అదే విధంగా ఐదువేల మీటర్ల పరుగు పందెం లో బి గురు, రవితేజ, ఏవి కేకే డిగ్రీ కళాశాల, కే యోగేంద్ర గవర్నమెంట్ కాలేజ్ అనంతపురం, డి రాజ వర్ధన్ ఎస్ఎస్బీఎన్ కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు,జావలి, బి. భరత్ నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ తాడిపత్రి ,పి అనిల్ కుమార్ గవర్నమెంట్ కాలేజ్ అనంతపూర్, పి వరుణ్ సాయి తేజ గవర్నమెంట్ కాలేజ్ అనంతపురం, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు షాట్ పుట్ నందు కే నవీన్ కుమార్ సప్తగిరి డిగ్రీ కళాశాల హిందూపురం, బి భరత్ నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ తాడిపత్రి, పి ప్రశాంత్ రెడ్డి శ్రీవాణి డిగ్రీ కళాశాల అనంతపురం ,ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు, హై జంప్ నందు పి జగన్మోహన్ గవర్నమెంట్ కాలేజ్ అనంతపురం, కేకే గంగా భవాని ప్రసాద్ గవర్నమెంట్ కాలేజ్ అనంతపురం, జై మణికంఠ ఎస్కే యూనివర్సిటీ అనంతపురం ,ప్రథమ ద్వితీయ స్థానాలు పొంది విజేతలయ్యారు, వీరికి సెక్రెటరీ స్పోర్ట్స్ బోర్డ్ డాక్టర్ జెస్సి కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ పి పద్మశ్రీ, మెడల్స్ బహూకరించారు. అదే విధంగా ఉమెన్ విభాగములో 100 మీటర్స్ ఎం అనూష , సుష్మిత ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల బీ మేఘన ఎస్ డి జి ఎస్ హిందూపూర్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, 400 మీటర్స్ లో ఎం అనూష ,ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల, షాను ఎస్కే యూనివర్సిటీ, ఎం అనురాధ ఎస్ కే పి డిగ్రీ కళాశాల గుంతకల్, ప్రథమ ద్వితీయ ,తృతీయ స్థానాలు 800 మీటర్స్ లో సి.రాధా గవర్నమెంట్ కాలేజ్ అటానమస్, టి నవ్య శ్రీ ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల అనంతపురం, ఈ భార్గవి గవర్నమెంట్ కాలేజ్ అనంతపురం, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు 5000 మీటర్స్ నందు బి రాజ్యలక్ష్మి గవర్నమెంట్ కళాశాల అటానమస్ అనంతపురం ,బి లావణ్య గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కళ్యాణ్ దుర్గం ,బి శిరీష ఎస్ కే పి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గుంతకల్, ప్రథమ, ద్వితీయ తృతీయ, స్థానాలు. జాబలిన్ త్రో నందు వి నవ్య శ్రీ గవర్నమెంట్ కళాశాల అనంతపురం, టి రజిత ఎస్కే యూనివర్సిటీ అనంతపురం, బి మేఘన, ఎస్ డి జి ఎస్ హిందూపూర్ ,ప్రథమ, ద్వితీయ తృతీయ, స్థానాలు నందు వి నవ్య శ్రీ గవర్నమెంట్ కళాశాల అనంతపురం, షార్ట్ పుట్ లో బి మాలాశ్రీ ఎస్వి డిగ్రీ కళాశాల అనంతపురం ,టీ మేఘనా నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ తాడిపత్రి, జి ఉషశ్రీ గవర్నమెంట్ కాలేజ్ అనంతపురం ప్రథమ ద్వితీయ స్థానాలు , హై జంప్ నందు హెచ్ శశికళ గవర్నమెంట్ కళాశాల అనంతపురం, బి లావణ్య గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కళ్యాణ్ దుర్గం జి స్వప్న ఎస్ కే పి డిగ్రీ కళాశాల గుంతకల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలతో విజేతలయ్యారు.

# సావిత్రిబాయి పూలే జయంతి రోజు అవమానిస్తారా ?

- కనీసం మహనీయురాలు విగ్రహాన్ని శుభ్రం చేయించరా?
- నిర్లక్ష్యం వహించిన బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారినీ సస్పెండ్ చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి రోజున .. జడ్పీ ఆవరణంలోని ఆ మహనీయురాలు విగ్రహాన్ని కనీసం శుభ్రం చేయించకుండా.. జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి నిర్లక్ష్యం వహించడంపై బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీసీలకు జరిగిన తీవ్ర అవమానమని, జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై సీరియస్ గా స్పందించి తక్షణమే స్పందించి డిడి ని సస్పెండ్ చేయాలని రాజేష్ కోరారు. పూలే విగ్రహం వద్ద శుభ్రత లేకపోవడంపై.. ఉండడంపై బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ తమ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద ... శుభ్రం చేసి.. ఆ మహనీయురాలకు నివాళులర్పించారు. రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను బీసీ వెల్ఫేర్ డిడి భుజాన వేసుకొని.. నడిపించడానికి ముందు వరుసలో ఉంటారనీ, కానీ మొదటినుంచి బీసీలకు సంబంధించిన కార్యక్రమాల విషయంలో బీసమం డిడి చులకన భావంతో అవలంబిస్తున్నారనీ మండిపడ్డారు. సావిత్రిబాయి పూలే .. దేశానికి ఎంతో సేవలు అందించిన మహిళ ఉద్యమకారిణి, ఆ మహనీయురాలు జయంతి రోజును.. విగ్రహాలను శుభ్రం చేసి గౌరవించుకోవాలనే అవగాహన డిడి కి లేదా అని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ సీరియస్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండలంలో ఘనంగా సావిత్రిబాపూలే జయంతి వేడుకలు




కుందుర్పి(మేజర్ న్యూస్) మండలవ్యాప్తంగా సావిత్రిబాపూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరాధాస్వామి విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు ఆధ్వర్యంలో, అపిలేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప ఆధ్వర్యంలో, ప్రాథమిక పాఠశాలలోనూ మండలవ్యాప్తంగా అన్ని విలువలబడుల్లోనూ సావిత్రిబాపులే జయంతి వేడుకల్లో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రాధాస్వామి పాఠశాలలో సావిత్రిబా వేషధారణలో పలువురు విద్యార్థులను రెడీ చేశారు.అనంతరం భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుని సావిత్రిబాపులే చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. సాంఘిక ఉద్యమస్ఫూర్తిదాత, స్త్రీవిముక్తి ఉద్యమనిర్మాత, మహిళాచదువు కోసం ఆమె చాసినత్యాగం,మూఢనమ్మకాలు,హెచ్చుతగ్గులు,కులవైష్మాలు పురుషాధిపత్యం వంటి వాటిని ఎదిరించి నిలబడిన విప్లవమూర్తి గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు రంగనాయకులు,దిలీప్, హనుమంతరాయుడు యామిని,ఉమాదేవి,హరిత తేజ,ప్రతిభ,మౌనిక,వీరాదేవి మీనాక్షి,కేరళ ఉపాధ్యాయులు ప్రణీత దయల్,షైనీదయల్ నాగేశ్వరి,సురేష్,లోకేష్,రాజు, లక్ష్మన్న శివప్రసాద్ ,జయశ్రీ, అనసూయమ్మ,రేణుక,సౌమ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనిమిది నెలల మామిడి మొక్కలను విరిచేశారు

### - బాధితుడు బండారు కదిరప్ప



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఉపర్పల్లి గ్రామపంచాయతీలోని 19-6లో నీ నా భూమిలో ఎనిమిది నెలల క్రితం.. వంద మామిడి మొక్కలను సాగు చేశానని, అయితే మొక్కలను శివప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి.. శుక్రవారం రాత్రి విరిచేసాడని.. అతనిపై చర్యలు తీసుకొని బాధితుడు బండారు కదిరప్ప జిల్లా ఉన్నతాధికారులను కోరారు. శనివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగానే.. మామిడి మొక్కలన్నీ విరిచేసి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కదిరప్ప మాట్లాడుతూ అయితే కొన్ని సంవత్సరాలుగా నేను సాగు చేసుకుంటున్న భూమి.. ఉమామహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి.. ఆ భూమిలో తనకు పట్టా ఉందని చెబుతూ.. ఎలాగైనా భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, అనేకమార్లు ప్రయత్నాలను.. అడ్డుకోవడం కూడా జరిగిందని కదిరప్ప తెలిపారు. ఈ క్రమంలోనే వేల రూపాయలు ఖర్చుపెట్టి.. తాను మామిడి మొక్కలను సాగు చేస్తుంటే.. మరో మారు ఉమామహేశ్వర్ రెడ్డి మామిడి మొక్కలను విరిచేసి.. తనకు నష్టం కలిగించాడని,జిల్లా ఉన్నతాధికారులు కఠినంగా స్పందించి.. చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కదిరప్ప కోరాడు.



## దేశానికి ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : దేశానికి ఆదర్శ మహిళ సావిత్రి బాయి పూలే.. అని ఆర్ ఈ ఎఫ్ నాయకులు కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నగరంలోని జడ్పీ ఆవరణంలో ఉన్న ఆమె గ్రహానికి ఆర్ ఈఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల విద్య కోసం గళమెత్తి .. మహిళల అభ్యున్నతికై అక్షర సమరం చేసిన పోరాటశీలి, మొట్టమొదట అలికల పాఠశాలను ప్రారంభించిందనీ, వితంతు వివాహం, బాల్య వివాహాలకు వ్యతిరేకం పనిచేసింది, కుష్టి రోగుల నివారణ కోసం ఎంతో సేవ చేసింది దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సంఘ సంస్కర్త, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రామచంద్ర,గౌరవ అధ్యక్షుడు వలకొండ రామక్రిష్ణ, రాయల సీమ అధ్యక్షుడు దాసరి ఆదినారాయణ, జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ పాల్గొన్నారు.



## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

**గార్లదిన్నె మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వంఆదేశాల మేరకు భూహక్కుల పత్రాల స్థానంలో రాజముద్రతో నూతనంగా రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శనివారం మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలు ను తాసిల్దార్ ఈరమ్మ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా తాసిల్దార్ ఈరమ్మ మాట్లాడుతూ రైతులు భూమిపై సర్వహక్కులు భూ యాజమానికే చెందుతుందన్నారు. రైతులు భూ హక్కులనుభద్రపరిచే ఉద్దేశంతోనే ఈ నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టబోతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ హేమ , వీఆర్వో గౌతమి తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా నాగరాజ్, వీరనారాయణ బోయరాజు సుబ్బారావు గోరకాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల చిన్నచూపు

# సిగ్గు సిగ్గు..

**సావిత్రిబాయి పూలేని నిర్లక్ష్యం చేసిన కూటమి ప్రభుత్వం**

**నిర్లక్ష్య సమాధానం చెప్పిన బీసీ వెల్ఫేర్ డిడి పై చర్యలు తీసుకోవాలి..**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు**



**అనంతపురం, మేజర్ న్యూస్** ప్రతినిధి దేశంలో మహిళా సాధికారత.. స్త్రీల అక్షరాస్యత కోసం ఉద్యమించిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గు సిగ్గు అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని జడ్పీ కార్యాలయానికి వస్తే.. సావిత్రిబాయి పూలే ఉన్న ప్రాంగణమంతా చెత్తాచెదారంతో నిండిపోయిందన్నారు. కనీసం ముందు రోజు అయినా ప్రాంగణాన్ని సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాస కూడా కూటమి ప్రభుత్వంలోని అధికారులకు లేకుండా పోయిందన్నారు. ఇదే విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ డిడిని వివరణ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. బాధ్యతాయుతమైన అధికారిగా ఉన్న డిడి నిర్లక్ష్య వైఖరి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని భాస్కర్ బాబు డిమాండ్ చేశారు. అక్కడికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కు బీసీ వెల్ఫేర్ డిడి పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు వాల్మీకి హరి,రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్,జిల్లా బిసి విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, గురు, బిసి యువ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# సావిత్రీ బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం



**మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో**

**ఆమె సేవలు చిరస్మరణీయం**

**కొనియాడిన పాఠశాల ఉపాధ్యాయినీలు**

**విశ్వదీప్తి పాఠశాలలో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి**

**పరిగి మేజర్ న్యూస్** ; శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని విశ్వదీప్తి పాఠశాలలో భారతదేశపు తొలి మహిళా గురువు, మహానీయ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని విశ్వ దీప్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ కొనియాడారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. విశ్వ దీప్తి పాఠశాలలో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే ఆశయాలకు అనుగుణంగానే విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకురావడమే కాకుండా మహిళలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టి ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు మరిన్ని సంస్కరణలు చేపట్టాలని గుర్తు చేశారు. ఆఖరి శ్వాస వరకు కూడా ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు. ఏడవ తరగతి విద్యార్థిని నాగసుధామ సావిత్రిబాయి వేషధారణ, మరియు మహమ్మద్ హాఫ్సా, దీక్ష మరియు పలువురు విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకొని ఆమె చేసిన గొప్ప పనులను ఉపన్యసించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, నందిని, ముబశిర, నాగప్రభ, మరియు పాఠశాల విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు